విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్




# రాయల్ జర్నలిజం

RNI : APBIL/2023/86665

ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

| గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 43 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | 29 బుధవారం మే 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00 |
|---|---|---|---|---|---|---|
| GUNTUR | VOL-01 | ISSUE -43 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 29 WEDNESDAY MAY 2024 | PAGES : 8 | Rs :2-00 |


## కాంబోడియాలో చిక్కుకున్న యువతను రాష్ట్రానికి తీసుకురావాలి



అమరావతి: రాష్ట్రంలో జరుగుతున్న మానవ అక్రమ రవాణాపై ప్రభుత్వం దృష్టి సారించాలని తెలుగుదేశం అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు. కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువకులను రాష్ట్రానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేయాలని కోరుతూ రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు.రాష్ట్రానికి చెందిన వందలాది మంది యువకులు కాంబోడియాలో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నకిలీ ఏజెన్సీలు యువతను మోసం చేశాయని ధ్వజమెత్తారు. ఈ వ్యవహారం ఎన్ఐఏ విచారణలో బయటపడిందని పేర్కొన్నారు. బాధిత యువతను రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి వీలైనంత త్వరగా బాధితులను తిరిగి రాష్ట్రానికి తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సల్వార్ కనుగొన్న వారికి సలాం.. పంజాబ్ మహిళలపై శశిథరూర్ ప్రశంసలు



చండీగఢ్: చీరలకు పుట్టినిల్లయిన భారత్‌లోనే వాటికి ఆదరణ కరవవుతోందంటూ గతంలో ఆవేదన వ్యక్తంచేసిన కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.దేశమంతా ఇప్పుడు పంజాబ్ మహిళలు కనిపెట్టిన సల్వార్ కమీజ్ వైపే చూస్తోందన్నారు. ఇంతటి సౌకర్యవంతమైన దుస్తులు రూపొందించిన పంజాబ్ మహిళలను కచ్చితంగా అభినందించాల్సిందేనని చెప్పారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పంజాబ్ రాజధాని చండీగఢ్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ.. పంజాబ్ మహిళలు ఎక్కువగా ధరించే సల్వార్ కమీజ్ గురించి ప్రస్తావించారు. తన సొంత రాష్ట్రం కేరళలోనూ ఇటీవల ఈ దుస్తులు విశేషంగా ఆకర్షిస్తున్నాయని, చాలామంది మహిళలు చీరలకు బదులుగా వీటినే కట్టుకుంటున్నారని చెప్పారు. చూడ్డానికి అందంగా ఉండటమే కాకుండా.. సౌకర్యవంతంగా ఉండటమే దీనికి కారణమై ఉండొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు పంజాబ్‌లో వేర్వేరుగా బరిలోకి దిగుతున్న కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ పార్టీలు, పంజాబ్, హరియాణా ఉమ్మడి రాజధాని చండీగఢ్‌లో మాత్రం పొత్తుపెట్టుకోవడంపై ఆయన వివరణ ఇచ్చారు. సువిశాల భారతదేశంలో ప్రతీ రాష్ట్రానికి కొన్ని ప్రాధామ్యాలు, రాజకీయ పరిస్థితులు ఉంటాయని వాటికి అనుగుణంగా నడుచుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఉదాహరణకు కేరళలో గత 55 ఏళ్లుగా కమ్యూనిస్టులు, కాంగ్రెస్ మధ్య అధికార మార్పిడి జరుగుతూనే ఉందని, అక్కడ వేర్వేరుగా పోటీ చేస్తున్నామని గుర్తు చేశారు. ఆ పక్క రాష్ట్రం తమిళనాడులో మాత్రం డీఎంకే, ముస్లింలీగ్‌తో కలిసి కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు పని చేస్తున్నాయని అన్నారు.పంజాబ్‌లో విడివిడిగా పోటీ చేస్తూ, చండీగఢ్, దిల్లీలో ఆమ్‌ఆద్మీతో పొత్తు పెట్టుకోవడంపై ఆశ్చర్యపోనవసరం లేదని, ప్రజలకు స్థానిక పరిస్థితుల గురించి అవగాహన ఉందని చెప్పారు. మరోవైపు పంజాబ్‌లో కాంగ్రెస్‌కు అనుకూలంగా ఫలితాలు రాబోతున్నాయని, రైతు వర్గాల నుంచి పార్టీకి విశేష మద్దతు లభిస్తోందని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో స్థానిక ఆప్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, ఇది కాంగ్రెస్‌కు అనుకూలంగా మారిందన్నారు. తాజా ఎన్నికల్లో 400కు పైగా స్థానాలను కైవసం చేసుకుంటామని చెబుతున్న భాజపా.. 200 స్థానాల్లో నెగ్గడం కూడా కష్టమేనని శశిథరూర్ వ్యాఖ్యానించారు.

## జూన్ 4 తర్వాత ఆయన మాజీ సీఎం: అమిత్ షా వ్యాఖ్యలు



భద్రక్: ఒడిశా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో భాజపా అధిక స్థానాలు గెలుచుకుంటుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆశాభావం వ్యక్తంచేశారు.రాష్ట్రంలో 17 లోక్‌సభ, 75 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయం సాధిస్తామన్నారు. భద్రక్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని చాంద్‌బలిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో అమిత్ షా పాల్గొని మట్లాడారు. జూన్ 4 తర్వాత నవీన్ పట్నాయక్ మాజీ సీఎం అవుతారన్నారు. 25 ఏళ్ల తర్వాత ఒడిశాకు ఒడియా భాష, సంస్కృతీ సంప్రదాయాలు తెలిసిన వ్యక్తి సీఎంగా రాబోతున్నారంటూ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం ఏర్పాటైతే యువత ఉపాధి కోసం ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే పరిశ్రమలు స్థాపిస్తామని హామీ ఇచ్చారు.ఒడిశాలో మొత్తం 147 అసెంబ్లీ, 21 లోక్‌సభ సీట్లకు ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈసారి ఒడిశా పీఠాన్ని దక్కించుకోవడంతో పాటు లోక్‌సభ ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు కమలనాథులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్ షా మాట్లాడుతూ.. "జూన్ 4 వచ్చాక.. నవీన్‌బాబు సీఎంగా ఉండరు. మాజీ సీఎం అవుతారు. భాజపా 17 లోక్‌సభ సీట్లు, 75 అసెంబ్లీ సీట్లు గెలుచుకుంటుంది" అన్నారు. ప్రస్తుతం తమిళ్‌బాబు (వీకే పాండియన్) తెర వెనుక ఉండి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని.. ప్రజలు కమలం గుర్తుపై ఓటు వేయడం తమను పాలించే అధికారాన్ని ఓ అధికారికి బదులు.. ప్రజా సేవకుడిని ఎన్నుకోవాలన్నారు. ఒడిశా ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ ఉచితంగా 5 కిలోల బియ్యం ఇస్తున్నారంటూ ప్రశంసించిన అమిత్ షా.. నవీన్ పట్నాయక్ తన ఫొటో ఉన్న గోనె సంచుల్లో బియ్యాన్ని పంచుతున్నారని విమర్శించారు.

## ఏపీలో ముదురుతున్న పోస్టల్ బ్యాలెట్ల వివాదం




అమరావతి : ఓట్ల లెక్కింపు గడువు సమీపిస్తోన్న కొద్దీ.. ఏపీలో ఉత్కంఠభరిత వాతావరణం నెలకొంటోంది. అందరి దృష్టీ కౌంటింగ్ డే మీదే నిలిచింది. తమ పార్టీ అధికారంలోకి వస్తుందంటూ అటు వైఎస్ఆర్ కాంగ్రెస్, ఇటు తెలుగుదేశం కూటమి ఆత్మ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తోన్నాయి.ఏపీలో ఈ నెల 13వ తేదీన పోలింగ్ ముగిసిన విషయం తెలిసిందే. ఒకే విడతలో 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ నియోజకవర్గాలకు ఓటింగ్ పూర్తయింది. జూన్ 4వ తేదీన ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఏపీతో పాటు దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల ఫలితాలూ వెలువడేది అప్పుడే. ఎవరు రాజవుతాడు? ఎవరు బంటు.. అనేది తేలుతుందారోజున.ఈ పరిస్థితుల్లో పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు వ్యవహారం క్రమంగా ముదురుతోంది. వైఎస్ఆర్సీపీ, తెలుగుదేశం మధ్య మాటలదాడికి దారి తీస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా అయిదున్నర లక్షలకు పైగా పోలైన పోస్టల్ బ్యాలెట్లు.. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఆయా అభ్యర్థుల గెలుపోటములను తీవ్రంగా ప్రభావితం చేయగలుగుతాయనే అంచనాలు ఉన్నాయి.ఎన్నికల అధికారులు తెలుగుదేశానికి వైపు మొగ్గు చూపుతున్నారని, ఆ పార్టీకి అండగా ఉంటోన్నారంటూ ఆరోపిస్తూ వచ్చిన వైఎస్ఆర్సీపీ నాయకులు మరో అడుగు ముందుకేశారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు సందర్భంగా పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకోవచ్చంటూ ఆందోళన వ్యక్తం చేశారు.పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపుపై ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా ఇచ్చిన ప్రత్యేక గైడ్ లైన్స్‌పై అభ్యంతరం తెలిపారు. ఏ రాష్ట్రంలో లేనటువంటి వెసులుబాట్లు ఏపీలోనే ఎందుకు ఇచ్చారంటూ ప్రశ్నించారు. కేంద్ర ఎన్నికల కమిషన్‌లో లేని సడలింపులతో కూడిన మార్గదర్శకాలు జారీ చేయడం సరికాదని అన్నారు.ఈ మేరకు మంత్రి మేరుగు నాగార్జున, మాజీ మంత్రి పేర్ని నాని, ఎమ్మెల్యే మద్దాల గిరి, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మర్రి రాజశేఖర్, వైఎస్ఆర్సీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు నారాయణమూర్తి ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడారు. ఒక పార్టీ కోరగానే ఇలాంటి గైడ్ లైన్స్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కసం ప్రత్యేకంగా సర్క్యులర్ జారీ చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఈ నిర్ణయంపై పునరాలోచన చేయాలని ఎన్నికల అధికారులను కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా గందరగోళ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నాయని పేర్ని నాని పేర్కొన్నారు.

## పటిష్టమైన భద్రత మధ్య ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మే 28 : పటిష్టమైన భద్రత మధ్య ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా చెప్పారు. ఎన్నికలు ముగిసిన అనంతరం జిల్లాకు వచ్చిన ఆయన బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములను మంగళవారం ఆయన పరిశీలించారు. ఆరు నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములవద్ద ఏర్పాటుచేసిన మూడంచెల భద్రతను పరిశీలించారు. ఈసీఐ నిబంధనల మేరకు కౌంటింగ్ హాల్స్ లో భద్రత, బ్యారికేడ్ల ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాల్స్ వద్దకు అధికారులు, సిబ్బంది, ఏజెంట్లు వెళ్లడానికి వేర్వేరు మార్గాలను ఆయన నిశితంగా పరిశీలించారు. లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. తదుపరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, ఆర్ ఓ లతో ఆయన సమావేశమయ్యారు. స్ట్రాంగ్ రూములు కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు, భద్రత చర్యలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆయనకు వివరించారు. బాపట్ల జిల్లాలోని ఆరు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ తెలిపారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన గుర్తింపు కార్డు ఉన్న వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించాలని ఆదేశించారు. కళాశాల ప్రవేశ ద్వారం నుంచి 100 మీటర్ల దూరంలో వాహనాలను నిలిపివేయాలని చెప్పారు. సెల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ వస్తువులను లోపలికి అనుమతించరాదని ఆదేశించారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రత కొనసాగించాలన్నారు. ఎక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలు సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, ఆర్ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## పరువునష్టం కేసులో ఆప్ నేత ఆతిశీకి సమన్లు



దిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ నేత, దిల్లీ మంత్రి ఆతిశీ కి దిల్లీ కోర్టు సమన్లు జారీ చేసింది. భాజపా మీడియా హెడ్ ప్రవీణ్ శంకర్ కపూర్ దాఖలు చేసిన పరువు నష్టం కేసులో భాగంగా ఈ సమన్లు ఇచ్చింది.జూన్ 29న కోర్టు ముందు హాజరుకావాలని ఆదేశించింది.భాజపా, ఆప్ నాయకులకు డబ్బు ఎరవేసి వారిని కొనడానికి ప్రయత్నించిందని ఆతిశీ ఆరోపించడంతో ప్రవీణ్ శంకర్ ఏప్రిల్ 30న కోర్టులో ఆమెపై పరువు నష్టం కేసు దాఖలు చేశారు. అందులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పేరునూ చేర్చారు. దరఖాస్తులో ముఖ్యమంత్రి చేసిన సోషల్ మీడియా పోస్టును ఉదహరించారు. దీనిలో తమ ఎమ్మెల్యేలను భాజపాలో చేరాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు సంప్రదించారని, పార్టీ మారితే రూ. 25 కోట్లు ఇస్తామని ఆఫర్ చేశారని దిల్లీ సీఎం అన్నారు. ఆప్ చేస్తున్న ఆరోపణలు తమ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయని ప్రవీణ్‌శంకర్ పేర్కొన్నారు. మంత్రి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, భాజపాకు క్షమాపణలు చెప్పాలని తన పిటిషన్‌లో కోరారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు ఆతిశీని నిందితురాలిగా గుర్తించి జూన్ 29న హాజరుకావాలని ఆదేశించింది.ఆమ్‌ఆద్మీ పార్టీని అంతం చేయడానికి భాజపా ప్రయత్నిస్తోందని దిల్లీ మంత్రి ఆతిశీ గతంలో ఆరోపించారు. నెల రోజుల వ్యవధిలో భాజపాలో చేరాలని.. లేదంటే ఈడీ చేతిలో అరెస్టయ్యేందుకు సిద్ధంగా ఉండాలని తన సన్నిహితుడి ద్వారా భాజపా తనను సంప్రదించిందని అన్నారు. ఆప్‌లోని మరికొందరు నేతలను సైతం కొనడానికి భాజపా ప్రయత్నించిందన్నారు. దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేసినట్లే తనను, సౌరభ్ భరద్వాజ్, దుర్గేశ్ పాథక్, రాఘవ్ చద్దాలను అరెస్టు చేయించడానికి కేంద్రం కుట్ర పన్నుతోందన్నారు.

## పవన్ కల్యాణ్‌పై మాట మార్చిన నేత



అమరావతి: జనసేన అధినేత పవన్ కల్యాణ్ పోటీ చేసిన పిఠాపురం నియోజకవర్గం ఫలితం కోసం ఆయన అభిమానులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో పవన్ కల్యాణ్ పోటీ చేసిన రెండు చోట్ల ఓడిపోయారు.దీంతో ఈసారి ఎలాగైన గెలిచి చట్ట సభల్లో అడుగుపెట్టాడానికి ఆయన చేయని ప్రయత్నం లేదు. పవన్ కల్యాణ్ గెలుపు కోసం సినీ ఇండస్ట్రీ మొత్తం కూడా కదిలొచ్చింది. మెగా హీరోలతో పాటు, జబర్దస్త్ నటులు సైతం పవన్ కల్యాణ్ తరుపున పిఠాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మరోవైపు వైసీపీ నుంచి పోటీ చేసిన వంగా గీత బలమైన అభ్యర్థి కావడంతో పవన్ గెలుపు కష్టమనే సంకేతాలు అందుతున్నాయి. తాజాగా పిఠాపురంలో పవన్ గెలుపుపై సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ స్పందించారు. తాజాగా ఒక టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పిఠాపురంలో పరిస్థితిపై స్పందించారు. పిఠాపురంలో మెజారిటీ ఎంతనే విషయంపైనే చర్చ, బెట్టింగులు నడుస్తున్నాయన్నట్లుగా ఆయన స్పందించారు. ప్రజల సమస్యలపై పవన్ స్పందించే విషయం కాని.. ప్రజా సమస్యలను పరిష్కరించే విషయంలో పవన్ వంటి వ్యక్తి ఉండాలని సూచించారు.అలాంటి వ్యక్తులు అసెంబ్లీలో ఉండాల్సిన అవసరం ఉందని లక్ష్మీనారాయణ చెప్పుకొచ్చారు. ఫలితంగా పిఠాపురంలో పవన్ గెలుస్తారనే తాను అనుకుంటున్నట్లు వీవీ లక్ష్మీనారాయణ విశ్లేషించారు. ఏపీలో కూటమి జతకట్టడానికి కారణం తానే అని చెప్పుకున్న పవన్... రేపు కేంద్రంలో ఎన్డీయే అధికారంలోకి వస్తే ఏపీ ప్రయోజననలా విషయంలో ఆయన భూమిక కీలకం కానుందని లక్ష్మీనారాయణ తెలిపారు. లక్ష్మీనారాయణ గతంలో జనసేన పార్టీలో పని చేసిన సంగతి అందరికి తెలిసిందే. ఆయన 2019 ఎన్నికల్లో జనసేన పార్టీ టికెట్‌పై వైజాగ్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు.అనంతరం ఆయన జనసేన విడిచిపెట్టారు. 2019లో జనసేన నుంచి విడిపోయిన బయటకు వచ్చేశారు. ఆ సమయంలో పవన్ కల్యాణ్‌కు నాయకత్వ లక్షణాలు లేవని చెప్పి షాకింగ్ కామెంట్స్ చేశారు. జై భారత్ పార్టీని స్థాపించి 2024 ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేశారు.

## కేజ్రీవాల్ బెయిల్ పొడిగింపు అభ్యర్థన.. అత్యవసర విచారణకు సుప్రీం నో



దిల్లీ: ఎన్నికల ప్రచారం నేపథ్యంలో మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పిటిషన్‌పై అత్యవసర విచారణను వెకేషన్ బెంచ్ తిరస్కరించింది.ఈ కేసుపై ఇప్పటికే చర్చలు జరిగాయని, ప్రస్తుతం తీర్పు రిజర్వ్‌లో ఉందని బెంచ్ తెలియజేసింది. కేసు లిస్టింగ్‌కు సంబంధించిన తదుపరి చర్యలపై సీజేఐ నిర్ణయం తీసుకుంటారని పేర్కొంది. కేజ్రీవాల్ తరపు న్యాయవాది వేసిన పిటిషన్‌ను వెకేషన్ బెంచ్ విచారించింది. గత వారం మధ్యంతర బెయిల్ మంజూరుచేసిన బెంచ్ అత్యవసర విచారణ గురించి ఎందుకు ప్రస్తావించలేదని కేజ్రీవాల్ తరపు న్యాయవాది సింఘ్వీ ని ప్రశ్నించింది. కేజ్రీవాల్ తన పిటిషన్‌లో బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించిన ముఖ్యమైన వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్‌ను మరో ఏడు రోజుల పాటు పొడిగించాలని కోరారు.మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేశారు. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం నిర్వహించుకునేందుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అభ్యర్థించారు. దీంతో సర్వోన్నత న్యాయస్థానం మే 10న మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జూన్ 2న ఆయన లొంగిపోయి తిరిగి జైలుకు వెళ్లాలని ఆదేశించింది.

# ఎడిటోరియల్

## అభిరుచికి అనుగుణంగా చదువుకోనిద్దాం!

వేసవి కాలం వచ్చిందంటే పిల్లలకి వారి తల్లిదండ్రులకి పరీక్షా సమయం. ఎంతో కష్టపడి చదివి ఎలా రాస్తామో.. అన్న ఆందోళన పిల్లలలో, వారికి ఎన్ని మార్కులు వస్తాయో..ఏ ర్యాంక్ వస్తుందోనని తల్లిదండ్రుల ఆందోళన. వేసవి వల్ల వచ్చే ఉక్కబోత, వేడి కంటే పరీక్షలు, వాటి ఫలితాలు తెచ్చే తాపం ఎక్కువగా ఉంటుంది. సంవత్సరం అంతా కష్టపడి ఎన్నో ప్రశ్నలకు జవాబులు బట్టీ పట్టినా పరీక్షలో వచ్చే కొన్ని ప్రశ్నలకు జవాబులు తెలియకపోతే ఆశించిన ఫలితాలు రావు.విద్య వల్ల మనిషి ఏమి సాధించాలి విద్యా దదాతి వినయం, వినయాద్యాతి పాత్రతాం పాత్రత్వాత్ ధనమాప్నోతి ధనాద్ధర్మం, తతః సుఖం అని మిత్రలాభంలో చెప్పినట్టు, విద్య వలన వినయం అలవడాలి. వినయం వలన అర్హత కలుగుతుంది. విద్యా వినయాల వలన ధనం ప్రాప్తిస్తుంది. ఆ ధనం ద్వారా ధర్మ నిరతితో కూడిన సుఖం పొందాలి. స్వయం పురోగతితో పాటు సమాజ అభివృద్ధికి పాటుబడే తత్వం ధర్మ నిరతిలో భాగం.

ఈ కాంక్ష తల్లిదండ్రుల్లో ఎక్కువైంది!

భారతీయ విద్యా విధానంలో నైనా.. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాలలో ఉన్న విద్యావిధానంలోనైనా.. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలతో పాటు డిగ్రీ పరీక్షలు కూడా విద్యార్థి మననం చేసిన విషయాన్ని పరీక్షలలో రాసే శక్తిని మాత్రమే పరీక్షిస్తున్నాయి. కానీ విద్యార్థులలో ఉండే సృజనాత్మకతని, సాంకేతిక అభిరుచిని ప్రోత్సహించే అవకాశాన్ని కలిగించడం లేదు. కొన్ని సంస్థలు చేసిన పరిశోధన ప్రకారం.. భారతదేశంలోని కళాశాలలు, విశ్వవిద్యాలయాల నుండి ఉత్తీర్ణులైన వారిలో సగం మందికి పైగా ఉద్యోగార్హత లేని వారు. అంటే, వారిలో సంస్థలకి అవసరమయిన నైపుణ్యం లేదన్న మాట. గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థుల మధ్య ఉన్న అంతరంతో పాటు, ఇంజనీరింగ్ లాంటి చదువులు చదువుకున్న వారికంటే మిగతా చదువులు చదువుకున్న వారికి అవకాశాలు తక్కువ అన్న విషయం పరిశోధన చేయకుండానే చెప్పవచ్చు. గత కొన్ని దశాబ్దాలుగా విద్యార్థులు.. వారి మీద వారి తల్లిదండ్రులు పెట్టుకుంటున్న అంచనాలు ఎక్కువగా ఉంటున్నాయి. ముఖ్యంగా వారు సాధించలేనివి వారి పిల్లలు సాధించాలనే ఆశ, వారి బంధుమిత్రుల పిల్లల కంటే గొప్ప చదువులు చదివి.. ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందాలన్న ఆకాంక్ష మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి తల్లిదండ్రులలో ఎక్కువైంది.

పిల్లల అభిరుచిని గౌరవించి..

ప్రస్తుతం పిల్లల కంటే ముందే వీరు ఏ డిగ్రీలు సాధిస్తే తొందరగా పెద్ద ప్యాకేజ్‌తో ఉద్యోగం వస్తుంది. లేదా విదేశాలలో ఉద్యోగం పొందాలంటే ఏ చదువులు చదవాలి.. అన్న అంశాల మీద ఆసక్తి ఎక్కువైంది. ఒకరి పిల్లలు ఇంజనీరింగ్ చదివితే.. ఆ కాలనీలో ఉండే వారి పిల్లలలో ఎక్కువ మంది ఇంజనీరింగ్ చదువు కోసం ఆరాటపడే అవకాశాలు ఎక్కువ ఉండడం సాధారణంగా చూస్తాము. కానీ పిల్లల అభిరుచి గమనించి.. వారి ఇష్టాలను గౌరవించి తగిన విద్యావకాశాలు కలిగించే తల్లిదండ్రులు కొంతమందే ఉంటారు. చదువు ఉద్యోగావకాశాలను కలిగించేదిగా ఉండాలన్నది సాధారణ ఆలోచన. అది తప్పు కాదు. కానీ ఇష్టం లేని చదువు చదివి, ఇష్టం లేని వృత్తి చేపట్టి.. జీవించడం అందరికీ సాధ్యం కాదు. భారతీయ యువకులు పరిస్థితులను బట్టి తమను తాము మలచుకునే తత్త్వం గలవారు అయినప్పటికీ.. అభిరుచికి భిన్నమైన పనిని జీవితాంతం చేయడం కష్టం కదా..? పాశ్చాత్య దేశాలలో ఉన్నత పాఠశాల ముగిసే సమయంలో విద్యార్థులలో వృత్తి అభిరుచి ఏమిటి అన్న విషయాన్ని తెలుసుకునే ప్రయత్నం చేస్తారు.

## ఘనంగా ఎర్రబోయినపల్లిలో..చెంబకూరు గంగ జాతర



రామసముద్రం.మే 28 రాయల్ జర్నలిజం.: రామసముద్రం మండలం, చెంబకూరు కేంద్రంలోని మాలపాళ్యంలో మరియు కమ్మవారిపల్లి పంచాయతీలోని ఎర్ర బోయనపల్లి గ్రామాలలో బుధవారం గంగమ్మ జాతరను గ్రామ ప్రజలు, కార్య నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలోని వీధులను విద్యుత్ అలంకరణతో ప్రత్యేకంగా ముస్తాబు చేశారు.మరియు గ్రామ దేవతలకు ఆలయ అర్చకులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.మరియు మహిళలు భక్తిశ్రద్ధలతో, డప్పు వాయిద్యాల నడుమ బాణ సంచాలతో గ్రామ దేవతలకు దీపాలు మోసి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ గంగ జాతరను మాలపాళ్యంలో ప్రతి ఏట నిర్వహించడం, ఎర్ర బోయినపల్లి గ్రామంలోప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించడం ఆనవాయితీ.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.

## ఏ.టి.ఎం సెంటర్లను బాగు చేయాలి




రాయల్ జర్నలిజం ( అద్దంకి ) మే 28 : పట్టణంలో ఉన్న ఏటీఎం క్యాష్ డిపాజిట్ మిషన్లు పని చేయకపోవడం వలన బ్యాంకు ఖాతాదారులు అసౌకర్యానికి గురవుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నూతన ఏటీఎం మిషన్ల ఏర్పాటు చేయడం గానీ లేదా ఉన్నవాటికి మరమత్తులు చేసి ఖాతాదారులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు వేడుకుంటున్నారు. బ్యాంకు ఖాతాదారులు నగదు చెల్లింపుల్లో జాప్యం జరిగితే అదనపు చార్జీలు వసూలు చేసే బ్యాంకులు, సేవలు అందించడంలో వైఫల్యం చెందితే ఎవరు బాధ్యత వహిస్తారంటూ ఖాతాదారులు ప్రశ్నిస్తున్నారు. అనేక ఏటీఎం సెంటర్లలో ఏటీఎం మిషన్లు పనిచేయకపోవడం, ఆయా సెంటర్లో వున్న ఎయిర్ కండిషనర్స్ పనిచేయకపోవడం పరిపాటిగా మారిందని సేవలకు నగదు వసూలు చేసే అధికారులు ఖాతాదారుల ఇబ్బందులు గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరమైన చర్యగా స్థానికులు భావిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమర్ధంగా నిర్వహించాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మే 28 : ఓట్ల లెక్కింపు ప్రక్రియను సమర్థంగా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులు, సిబ్బందిపై ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమం స్థానిక ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో మంగళవారం జరిగింది. జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ పి పి టి ద్వారా అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇచ్చారు. పోలింగ్ ప్రక్రియ మాదిరిగానే ఓట్ల లెక్కింపు ఘట్టాన్ని జయప్రదంగా నిర్వహించడానికి యంత్రాంగం కంకణ బద్ధులు కావాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. పోలింగ్ ప్రక్రియను సమర్థంగా నిర్వహించామని భారత ఎన్నికల కమిషన్ ప్రశంసించిన విషయాన్ని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో కీలక దశకు చేరుకున్నామని వివరించారు. పారదర్శకంగా ఓట్ల లెక్కింపు జరగాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. పొరపాట్లు చేయవద్దు, వివాదాలకు తావు లేకుండా చూడాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ పరిశీలనలో ఈసీఐ సూచనలు పాటించాలన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఆర్వో ఆదేశాలను అనుసరిస్తూ బాధ్యతతో విధులు నిర్వర్తించాలన్నారు. సకాలంలో ఓట్ల లెక్కింపు కేంద్రానికి సిబ్బంది చేరుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో సమస్యలు ఉత్పన్న గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ చెప్పారు. ఈవీఎం యంత్రాలలో ఓట్ల లెక్కింపు, ఈటిపిబిఎస్, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు విధానంపై చిత్రాలను చూపుతూ శిక్షణ ఇచ్చారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలు, వాటి పరిష్కార మార్గాలను ఆయన వివరించారు. ఓట్ల లెక్కింపు అధికారులు, సిబ్బంది విధి నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈసీఐ మార్గదర్శకాలు, పాటించాల్సిన విధానాలపై చక్కగా శిక్షణ ఇచ్చారు. అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్ ఓ లు, శిక్షణ నోడల్ ఆఫీసర్ బివి రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకలు



రాయల్ జర్నలిజం (కారంచేడు) మే 28 : కారంచేడు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అన్న ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పర్చూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి సమక్షంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కంభంపాటి నరేంద్ర ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ముందుగా పార్టీ జెండా ఎగరవేసి అనంతరం కేకు కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం కారంచేడు గ్రామంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని వెలుగెత్తి చాటిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు ఆడపిల్లకి ఆస్తి హక్కులు సమాన భాగం కల్పించిన మహా నాయకుడు అని కూడు గూడు ,గుడ్డ అనే నినాదంతో పేదవాడికి పట్టెడన్నం పెడదాం కోసం రాజకీయాల్లోకి వచ్చి ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు. కార్యక్రమంలో జాగర్లమూడి నాని , కంభంపాటి శ్రీనివాసరావు, ఏడో వార్డు మెంబర్ పాతూరి ఆదిలక్ష్మి యార్లగడ్డ ఆంజనేయులు, పేర్ని ఆంజనేయులు దగ్గుబాటి వెంకన్న బోయిన శీను విలేకర్ శీను, గన్ను ,శ్యాము మరియు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నెలసరి శుభ్రత-మహిళా ఆరోగ్యానికి భద్రత: జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శివప్రతాప్



రాయల్ జర్నలిజం (వాల్మీకిపురం) మే 28 : నెలసరి శుభ్రత మహిళా ఆరోగ్యానికి భద్రత అని అన్నమయ్య జిల్లా ఆర్.బి.ఎస్.కె(రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం) కోఆర్డినేటర్ డాక్టర్ శివప్రతాప్ అన్నారు. అంతర్జాతీయ ఋతుస్రావ ఆరోగ్య మరియు పరిశుభ్రత దినోత్సవము లో భాగంగా మండలం లోని చింతపర్తి పి.హెచ్.సి. పరిధిలోని గండబోయినపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో మంగళవారం డాక్టర్ శివప్రతాప్ అధ్యక్షతన మహిళలు, కిశోర బాలికలకు మరియు వయోజనులకు ఋతుస్రావ సమస్యలు, ఆ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, రక్తహీనత, పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రతల పై అవగాహన కల్పించారు. కరపత్రాలు పంపిణీ మరియు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ మనదేశంలో 50 శాతం మంది అమ్మాయిలకు వారు రజస్వల అయ్యేనాటికి బహిష్టు అంటే ఏమిటో తెలియదు. ఈ ఋతుక్రమాన్ని ఒక అసాధారణ విషయంగా భావిస్తున్నారు. ఋతుస్రావము వారి మర్మాంగం నుండి వస్తుందన్న విషయం ప్రతి 3 అమ్మాయిలు లో ఇద్దరికి అస్సలు తెలియదు. ఋతుక్రమ బహిష్టు సమయంలో ప్రతి 5 గురు అమ్మాయిలు లో 3 ఆంక్షలు ఎదుర్కొంటున్నారు. ప్రతి నలుగురు అమ్మాయిల లో ఒకరు బహిష్టు సమయంలో స్కూల్ కు రావడం మానేస్తున్నారు. బహిష్టు అన్నది అమ్మాయిలకు యుక్తవయస్సులో జరిగే సర్వసాధారణంగా జీవక్రియ లో ఒక భాగం మాత్రమే. ఇటీవల కాలంలో చాలామంది అమ్మాయిలు తాము బహిష్టు ఐన సమయంలో సానిటరీ పాడ్స్ వాడటం అలవాటు చేసుకున్నప్పటికీ బహిష్టు కు సంబంధించిన ముఖ్యమైన విషయాలు ఏ వి వారికి తెలియదు. వాటి గురించి ఇతరుల తో మాట్లాడటానికి ధైర్యం చేయడం లేదు. ఋతుస్రావ గురించిన అపోహలు, మూఢనమ్మకాలు నుండి బయటపడలేకున్నారు. సిగ్గు, బిడియం, భయపడటం జరుగుచున్నది. కావున ఋతుస్రావము పై ఉన్న అనుమానాలు, అపోహలు, మూఢనమ్మకాలు ను తొలగించాలి. కిశోర బాలికల కు మంచి పౌష్టికాహారం తల్లిదండ్రులు ఇవ్వాలి. ఐరన్ ఎక్కువగా గల ఆహారం ఇవ్వాలి. వ్యక్తిగత, ఋతుస్రావ శుభ్రతల గురించి తల్లులు వారి కుమార్తె లకు చెప్పాలి.పాడ్స్ వాడకం గురించి నేర్పించాలి. ఒక అమ్మాయి దృఢమైన పరిపూర్ణ మహిళగా మారి సమాజంలో సమానత్వం సాధిచాలన్నా, ఆరోగ్యం గా ఉండాలన్నా, తల్లి గా మారడానికి, స్వీయనిర్ణయం తీసుకోవాలన్నా,చక్కటి ఆరోగ్య సూత్రాలు పాటించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శివప్రతాప్, ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ, ఎమ్.ఎల్.హెచ్.పి.మౌనిక, ఏ.ఎన్.ఎమ్.రాణి, మగ ఆరోగ్య కార్యకర్త వలిసాబ్, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ : మండిపల్లి



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) మే 27 : పేద, బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల అభ్యున్నతికి నిరంతరం పాటుపడుతూ, తెలుగువారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని రాయచోటి టిడిపి అభ్యర్థి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి కొనియాడారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగువారి అభిమాన నటుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా రాయచోటిలోని మండిపల్లి భవన్ లో యన్టీఆర్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీని స్థాపించి, తెలుగు ప్రజల ఆత్మగౌరవం నినాదంతో కేవలం 6 నెలల్లో అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్ దేనని, పేద ప్రజల కోసం దేశంలోనే తొలిసారిగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని, రెండు రూపాయలకే కిలో బియ్యాన్ని ప్రవేశ పెట్టడం, పూర్తి మద్యపాన నిషేధం వంటి బృహత్తరమైన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించడం జరిగిందని, జాతీయ రాజకీయాలను సైతం సరికొత్త దిశా నిర్దేశం చేశారని. సంక్షేమ పథకాలతో సమ సమాజ స్థాపన కోసం ఎన్టీఆర్ బాటలు వేశారన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం మనమందరం పాటుపడుతూ, జరిగిన ఎన్నికలలో చంద్రబాబును ముఖ్యమంత్రి అవుతున్నారని, టిడిపి కార్యకర్తలందరూ ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డితో పాటు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజులు ఖాదర్ భాష మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ రెడ్డి రవీంద్రారెడ్డి, ఖాదర్ మోహిద్దీన్, ఇర్షాద్, జావిద్, శ ఎజాస్ కొండా భాస్కర్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, జయరాం రెడ్డి రమణ శీను అంజన్ రెడ్డి సురేష్ శివా రెడ్డి,పెద్ద ఎత్తున మైనార్టీలు తదీతరులు పాల్గొన్నారు.

# జూన్ 1 నుంచి నూతన ట్రాఫిక్ చట్టాలు అమలు



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) మే 28 : అన్నమయ్య జిల్లా జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు మంగళవారం తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై భారీ జరిమానా విధిస్తామన్నారు. మైనర్లకు వాహనాలను ఇస్తే తల్లిదండ్రులకు లేదా సంరక్షకులకు రూ. 25వేల జరిమానాతో పాటు మూడేళ్ల జైలు శిక్ష విధిస్తామన్నారు. తాగి వాహనాలు నడిపితే రూ. 10 వేల జరిమానా విధించడంతో పాటు ఆరు నెలల జైలు శిక్షను విధిస్తామని వివరించారు.

## అన్నమయ్య జిల్లాలో అనుమతులు లేని ఆసుపత్రులు ఇవే..

రాయల్ జర్నలిజం ( రాయచోటి ) మే 28 : ఆర్ ఎస్ ఆప్టికల్స్ (రాజంపేట), మహేశ్ కంటి ఆసుపత్రి (రాజంపేట), లైఫ్ కేర్ హాస్పిటల్ (మహల్), అమ్మ కేర్ హాస్పిటల్ (కలికిరి), కేకే హైటెక్ డెంటల్ హాస్పిటల్ (పీలేరు), వీఎస్ డెంటల్ కేర్ హాస్పిటల్ (కలికిరి), అపర్ణ క్లీనిక్ (కలికిరి), వీఆర్ హాస్పిటల్ (పీలేరు), లైఫ్ ల్యాబ్స్ (పీలేరు), ఉషోదయ హాస్పిటల్ (రాయచోటి), న్యూలైఫ్ చిల్డ్రన్ హాస్పిటల్ (రాయచోటి), సుశ్రుత హాస్పిటల్ (రాయచోటి), విజయ హాస్పిటల్ (రాయ చోటి), హేమంత్ హాస్పిటల్ (రాయచోటి), ధరణి హాస్పిటల్ (రాయచోటి), సురక్ష తల్లి పిల్లల హాస్పిటల్ (రాయచోటి), శ్రేయాన్స్ ఐ హాస్పిటల్, సలనా హాస్పిటల్ (రాయచోటి), కంప్యూటరైజ్డ్ అలర్జీ హాస్పిటల్ (రాయచోటి), శ్రీభవ్య హాస్పిటల్ (మదనపల్లె), లైఫ్ కేర్ హాస్పిటల్ (సుండుపల్లె), నిస్సార్ చిల్డ్రన్ క్లీనిక్ (రాయచోటి), జనత హాస్పిటల్ (రాయచోటి), బాలాజీ హాస్పిటల్ (సుండుపల్లె), భారత్ స్పెషాలిటీ హాస్పిటల్ (రాయచోటి), శ్రీసాయి నర్సింగ్ హెూమ్(రాజం పేట), శ్రీసాయి బాలాజీ హాస్పిటల్ (పీలేరు), గ్లోబల్ హాస్పిటల్ (మదనపల్లె), శ్రీ సురభి మదర్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ (రాయచోటి), మన్సూర్ హాస్పిటల్ (సుండుపల్లె). ఈ హాస్పిటల్స్ యాజమాన్యానికి దాదాపు 20 రోజుల క్రితమే నోటీసులు ఇచ్చినట్లు వైద్యాధికారులు తెలిపారు.

## నేటి నుంచి వేరుశనగ విత్తన కాయలు పంపిణీ

### జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) మే 28 : అన్నమయ్య జిల్లాలో మే 29 వ తేది నుంచి వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి బి. చంద్ర నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా కేంద్రాలలో ఇప్పటివరకు పేర్లు నమోదు చేసుకున్న రైతులందరూ వేరుశనగ విత్తన కాయలు తీసుకోవచ్చునన్నారు. ఇందుకోసం అన్ని ఆర్.బి.కెలలో వేరుశనగ కాయలను సరఫరా చేయడం జరిగిందన్నారు. కె-6 రకం 35323 క్వింటాళ్లు, నారాయణీ 18046 క్వింటాళ్లు, టిసిజిఎస్ 900 క్వింటాళ్లు, కదిరి లేపాక్షి 1114 క్వింటాళ్లు జిల్లాకు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా సంబేపల్లి మండలం, నారాయణరెడ్డి పల్లి రైతు భరోసా కేంద్రానికి వచ్చిన వేరుశనగ కాయలు జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ తనిఖీ చేశారు. మండల వ్యవసాయ అధికారులు మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు వేరుశనగ విత్తన కాయల నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, నాణ్యత సరిగా లేని కాయల లోడును వెంటనే వెనక్కి పంపించాలని తెలిపారు. విత్తన కాయల నాణ్యత పై రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదన్నారు. విత్తన కాయల నాణ్యతలో అధికారులు ఎవరైనా అలసత్వం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రజల రక్తాన్ని పీలుస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) మే 28 : ముందస్తు అడ్మిషన్స్ పేరుతో లక్షలాది రూపాయలను విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర నుండి వసూలు చేస్తూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు.అదేవిధంగా పాఠ్యపుస్తకాల పేరుతో నర్సరీ నుండి పదవ తరగతి వరకు వేలాది రూపాయలను అక్రమంగా దోపిడీ చేస్తున్నటువంటి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పై చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న ఈ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్ల పేరుతో పాఠ్యపుస్తకాల పేరుతో పేద బడుగు ,బలహీన వర్గాల విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర నుండి లక్షలాది రూపాయలను దోపిడీ చేస్తున్న జిల్లా ఉన్నత విద్యాధికారులు చూసి చూడనట్టు నిమ్మకు నీరు ఎత్తడంలా ఉండడం చాలా దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు .వెంటనే గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకొని ముందస్తు అడ్మిషన్స్ మరియు పాఠ్యపుస్తకాల పేరుతో ఫీజులు దోపిడీ చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల పైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆయా పాఠశాల ముందర అఖిల భారత విద్యార్థి సమాఖ్య( ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నారాయణ, శివకుమార్, మురళి, నాగార్జున పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవు : సీఐ సద్గురుడు



రామసముద్రం మే 28 రాయల్ జర్నలిజం. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా గొడవలు అల్లర్ల లో పాల్గొన్నట్లయితే వారి పై కఠిన చర్యలు తీసుకొంటామని మదనపల్లి సీఐ సద్గురుడు ఎస్సై చంద్రశేఖర్ హెచ్చరించారు. సీఐ సద్గురుడు మంగళవారం పోలీస్ స్టేషన్ లో మాట్లాడుతూ ఎన్నికల లెక్కింపు పూర్తియ్యే వరకు మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. చట్టాన్ని వ్యతిరేకించే విధంగా వ్యవహరించవద్దని స్పష్టంచేశారు. శాంతి భద్రతలకు భంగంకలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు వారికి సంబందించిన వ్యక్తులు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, సభలు సమావేశాలు చేయరాదని హెచ్చరించారు. అలాగే క్రాకర్స్ కాల్చుటకు ఎలాంటి అనుమతులు లేవన్నారు ఎస్సై చంద్రశేఖర్ మాట్లాడుతూ రౌడీ షీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులపై నిఘా ఉంచడం జరిగిందని. ప్రతి రోజు మాసిబ్బంది తో కలిసి గ్రామాల్లో పల్లెనిద్ర నిర్వహిస్తున్నామని అన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఎక్కడైనా గ్రూపు గ్రూపులుగా మద్యం తాగి గొడవలు సృష్టిస్తే వారిపై క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. మండలంలో ప్రజలందరూ వివాధాలకు దూరంగా ఉండాలని. శాంతియుతం గా మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ సద్గురుడు, ఎస్సై చంద్రశేఖర్, గంగిరెడ్డి, శాంతకుమారి, లోకేష్, మోహన్ కుమార్ కిరణ్ యాదవ్, శ్రీనివాస్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కారులో నుంచి పడి సిరికల్చర్ ఉద్యోగి దుర్మరణం



రాయల్ జర్నలిజం మదనపల్లె మే28 : కారులో నుంచి కింద పడి సిరికల్చర్ ఉద్యోగి దుర్మరణం పాలైన విషాదకర ఘటన మంగళవారం మదనపల్లె మండలంలో చోటు చేసుకుంది. తాలుక ఎస్సై రవికుమార్ కథనం మేరకు.. చిత్తూరు జిల్లా, పలమనేరు నియోజకవర్గం, గంగవరంకు చెందిన తమిళ సెల్వం(60) మదనపల్లెలోని 150 మైలు వద్ద ఉన్న పట్టు డీలర్ల శిక్షణ కేంద్రంలో పనిచేస్తున్నాడు. విధులు ముగించుకుని సాయంత్రం కారులో ఇంటికి వస్తుండగా, స్థానిక 150మైలు వద్ద కారు డోరు ఉన్నట్లుండి తెరసుకోని కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించగా వైద్యం అందించే లోపే మృతి చెందాడు. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు. కేసు దర్యాప్తులో ఉందని తాలూకా పోలీసులు తెలిపారు.

# ఘనంగా తారక రామారావు 101జయంతి వేడుకలు




రామసముద్రం.మే 28 రాయల్ జర్నలిజం: తెలుగుదేశం పార్టీ మాజీ వ్యవస్థపుకులు మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా మండల టిడిపి పార్టీ అధ్యక్షులు విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఎన్ టి ఆర్ జయంతి వేడుకల్లో భాగంగా ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు, ప్రజలకు, అభిమానులకు పంచారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ అధ్యక్షులు విజయ్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏన్నో సంక్షేమ పథకాలు కల్పించిన ఘనత ఆమహనీయుకునికే దక్కుతుందన్నారు. మహిళకు బూహక్కు. రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన ఘనత ఎన్ టి ఆర్ దక్కుతుందని కొనియాడారు. ఈకార్యక్రమంలో విజయ్ గౌడ్, మాజీ క్లస్టర్ ఆర్ వి శ్రీనివాస్ గౌడ్, మండల టిడిపి యువత అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, అన్సర్ బాషా, జి. శివకుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ రెడ్డిశేఖర్, మట్లవారిపల్లె వేణు, ఎల్ శివ, కృష్ణమోహన్, చాంద్ బాషా, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జయంతి: ఎన్టీఆర్ ఘాట్ వద్ద తారక్, కళ్యాణరామ్ నివాళులు



హైదరాబాద్ : తెలుగు చిత్ర పరిశ్రమలోనే కాకుండా, రాజకీయాలలో తనదైన ముద్రవేసిన వ్యక్తి, మహోన్నత శక్తి ఎన్టీఆర్.. నందమూరి తారక రామారావు జయంతి ఈరోజు. ఎన్టీఆర్ నూట ఒకటవ జయంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఆయనకు నివాళులు అర్పించారు. హైదరాబాద్లోని ఎన్టీఆర్ ఘాట్ లో ఆయన మనవళ్ళు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ ఆయన సమాధిపై పుష్పగుచ్చాలను ఉంచి అంజలి ఘటించారు. ఈరోజు ఉదయాన్నే ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకున్న జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ తాతను స్మరించుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్ ను ఎన్టీఆర్ ఘాట్ వద్ద చూసిన అభిమానులు రెట్టించిన ఉత్సాహంతో ఎన్టీఆర్ సీఎం అంటూ నినాదాలు చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారుతుంది. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఒక ఎమోషనల్ ట్వీట్ చేసిన జూనియర్ ఎన్టీఆర్ మీ పాదం మోపక తెలుగు ధరిత్రి చిన్నబోతోంది . తెలుగు గుండె తల్లడిల్లుతోంది. పెద్ద మనసుతో ఈ ధరిత్రిని, ఈ గుండెని మరొక్కసారి తాకి పో తాత.. సదా మీ ప్రేమకు బానిసను.. నందమూరి తారకరామారావు అంటూ తాత ఎన్టీఆర్ ఫోటోతో ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ఎన్టీఆర్ పై తనకు ఉన్న ప్రేమను చాటుకున్నారు. అంతేకాదు నేడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి అయిన ఎన్ టి రామారావు జయంతి సందర్భంగా ఘనంగా రాష్ట్ర వ్యాప్తంగా వేడుకలు నిర్వహించడానికి టిడిపి నేతలు అభిమానులు ఏర్పాటు చేశారు. వేడుకలలో టిడిపి శ్రేణులు పాల్గొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని, ఇప్పటికే టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు చెప్పిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే ప్రతి సంవత్సరం తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మహానాడును నిర్వహిస్తుంది. అయితే ఈ సంవత్సరం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమలులో ఉండడంతో టిడిపి అధిష్టానం మహానాడును ఎన్నికల ఫలితాల తర్వాత నిర్వహించేందుకు వాయిదా వేసింది. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు నేడు వినూత్న కార్యక్రమాలను నిర్వహించాలని, సేవా కార్యక్రమాలను చేయాలని టిడిపి పిలుపునిచ్చింది. మండల, జిల్లా పార్టీ కార్యాలయాలలో ఎన్టీఆర్ జయంతి కార్యక్రమాలను నిర్వహించాలని టిడిపి అధిష్టానం సూచనలు చేసింది. తెలుగుజాతి కీర్తిని ఉన్నత శిఖరాలపై కి చేర్చిన స్వర్గీయ నందమూరి తారకరామారావు పుట్టిన ఈరోజు ప్రపంచవ్యాప్తంగా ఆయన అభిమానులు అందరూ జరుపుకుంటు న్నారు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు మాత్రమే కాకుండా ఎన్టీఆర్ కు సినీ, రాజకీయ ప్రముఖులు సైతం ఘనంగా నివాళులు అర్పిస్తున్నారు.

# ఏపీలో మందుబాబులకు మరో షాక్..!



అమరావతి : ఏపీలో మందుబాబులకు ఎన్నికల వేళ సర్కార్ మరో షాకిచ్చింది. ఇప్పటికే రాష్ట్రంలో కొత్త మద్యం బ్రాండ్లు, నానిరకం నరుకు, అధిక ధరలతో మందుబాబులు తారెత్తుతుండగా. ఇప్పుడు వారికి మరో షాకిచ్చింది. ఎన్నికలకు ముందు వరకూ క్యాష్ పేమెంట్స్ ను అనుమతించిన ప్రభుత్వం ఇప్పుడు ఎన్నికలు ముగిశాక మాత్రం వారికి డిజిటల్ పేమెంట్స్ మాత్రమే చేయాలని చెబుతోంది. అంతే కాదు సేల్స్ కు టార్గెట్లు కూడా పెడుతోంది. రాష్ట్రంలో గత ప్రభుత్వాల హయాంలో ప్రైవేటుకు లీజు విధానంలో మద్యం షాపులు ఇచ్చేసేవారు. కానీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందే క్రమంగా మద్య నిషేధం చేస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చాక ప్రైవేటు మద్యం షాపుల్ని రద్దు చేసి తామే నిర్వహించేందుకు సిద్ధమైంది. ఆ తర్వాత తమ ఆధ్వర్యంలో నడిచే మద్యం షాపుల సంఖ్యను ఏటా తగ్గిస్తామని ప్రకటించింది. తొలి రెండేళ్లు మద్యం షాపుల సంఖ్యను నామమాత్రంగా తగ్గించిన ప్రభుత్వం ఆదాయం పడిపోతుండే సరికి తిరిగి వాటిని పెంచింది. అలాగే కొత్త బ్రాండ్లను తీసుకొచ్చింది. డిజిటల్ పేమెంట్స్ అందుబాటులోకి వచ్చినా మద్యంషాపుల్లో క్యాష్ పేమెంట్స్ మాత్రమే స్వీకరించింది. దీనిపై విపక్షాల నుంచి ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోలేదు. కానీ ఇప్పుడు ఎన్నికలు ముగియడంతో డిజిటల్ పేమెంట్స్ తీసుకునేందుకు సిద్ధమైంది. ఈ మేరకు మద్యం షాపులకు ఆదేశాలు ఇచ్చింది. దీంతో వారు సాధ్యమైనంత మేరకు ఫోన్ పే, గూగుల్ పే, యూపీఐల ద్వారా పేమెంట్స్ స్వీకరిస్తున్నారు. అయితే రెగ్యులర్ మద్యం షాపులకు వచ్చే వారిలో అత్యధికం పేద వర్గాలకు చెందిన వారే కావడంతో వీరు డిజిటల్ పేమెంట్స్ చేసే పరిజ్ఞానం లేకపోవడంతో ఆ మేరకు వాగ్వాదాలు చోటు చేసుకుంటున్నాయి.

# ఏపీ మద్యం దుకాణాల్లో డిజిటల్ లావాదేవీలు

రామసముద్రం మే 28 రాయల్ జర్నలిజం. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా గొడవలు అల్లర్ల లో పాల్గొన్నట్లయితే వారి పై కఠిన చర్యలు తీసుకొంటామని మదనపల్లి సీఐ సద్గురుడు ఎస్సై చంద్రశేఖర్ హెచ్చరించారు. సీఐ సద్గురుడు మంగళవారం పోలీస్ స్టేషన్ లో మాట్లాడుతూ ఎన్నికల లెక్కింపు పూర్తియ్యే వరకు మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. చట్టాన్ని వ్యతిరేకించే విధంగా వ్యవహరించవద్దని స్పష్టంచేశారు. శాంతి భద్రతలకు భంగంకలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు వారికి సంబందించిన వ్యక్తులు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, సభలు సమావేశాలు చేయరాదని హెచ్చరించారు. అలాగే క్రాకర్స్ కాల్చుటకు ఎలాంటి అనుమతులు లేవన్నారు ఎస్సై చంద్రశేఖర్ మాట్లాడుతూ రౌడీ షీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులపై నిఘా ఉంచడం జరిగిందని. ప్రతి రోజు మాసిబ్బంది తో కలిసి గ్రామాల్లో పల్లెనిద్ర నిర్వహిస్తున్నామని అన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఎక్కడైనా గ్రూపు గ్రూపులుగా మద్యం తాగి గొడవలు సృష్టిస్తే వారిపై క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. మండలంలో ప్రజలందరూ వివాధాలకు దూరంగా ఉండాలని. శాంతియుతం గా మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ సద్గురుడు, ఎస్సై చంద్రశేఖర్, గంగిరెడ్డి, శాంతకుమారి, లోకేష్, మోహన్ కుమార్ కిరణ్ యాదవ్, శ్రీనివాస్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక సమస్య.. అగ్నిబాణ్ రాకెట్ ప్రయోగం మరోసారి వాయిదా



తిరుపతి: ఆంధ్రప్రదేశ్ తిరుపతిలోని శ్రీహరికోట నుంచి జరగాల్సిన ప్రైవేట్ రాకెట్ అగ్నిబాణ్ రాకెట్ ప్రయోగం మరోసారి వాయిదా పడింది. సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ వేదికగా మంగళవారం ఉదయం రాకెట్‌ను ప్రయోగించాల్సి ఉన్నది. అయితే ప్రయోగానికి ముందు సాంకేతిక సమస్య తలెత్తడంతో ఇస్రో శాస్త్రవేత్తలు వాయిదావేశారు. దీంతో నాలుగోసారీ రాకెట్ ప్రయోగం వాయిదాపడినట్లయింది. చెన్నైకి చెందిన ప్రైవేటు స్టార్టప్ కంపెనీ అగ్నికుల్ కాస్మోస్ ఏరోస్పేస్ సంస్థ అగ్నిబాణ్ సబ్ ఆర్బిటాల్ టెక్నాలజీ డిమానిస్ట్రేటర్ (సార్టెడ్) రాకెట్ ప్రతిష్ఠత్మాకంగా రూపొందించింది. సొంత లాంచ్‌ప్యాడ్ ఏర్పాటుచేసి సముద్ర మట్టానికి తక్కువ ఎత్తులో ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టాలనుకున్నది. షెడ్యూల్ ప్రకారం 8 గంటల కౌంట్‌డౌన్ అనంతరం మంగళవారం ఉదయం 5.48 గంటలకు రాకెట్ నింగిలోకి దూసుకెళ్లాల్సి ఉన్నది. అయితే సాంకేతిక సమస్య తలెత్తడంతో చివరి నిమిషయంలో ప్రయోగాన్ని నిలిపివేశారు.

# ఏపీలో తొలి ఫలితం వచ్చే నియోజకవర్గం ఏదో తెలుసా?



అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు ముగిశాయి. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. జూన్ 4వ తేదీ ఉదయం ఎనిమిది గంటల నుంచి పోస్టల్ బ్యాలట్లను లెక్కిస్తారు. తర్వాత 8.30 గంటల నుంచి ఈవీఎంల లెక్కింపు ప్రారంభమవుతుంది. తొలి ఫలితం కృష్ణా జిల్లాలోని నందిగామ నియోజకవర్గం వచ్చే అవకాశముందని తెలిసింది. లేకుంటే మచిలీపట్నం, పామర్రు నియోజకవర్గం నుంచి కూడా తొలి ఫలితం వెల్లడయ్యే అవకాశముందని అధికారులు తెలిపారు.

**లెక్కింపు ప్రారంభమయిన తర్వాత...**

టేబుళ్ల ప్రకారం ఈవీఎంలను లెక్కిస్తారు. అయితే తక్కువ పోలింగ్ శాతం పూర్తవడంతో పాటు ఎక్కువ టేబుళ్లున్న నియోజకవర్గాల ఫలితమే తొలిసారి వచ్చే అవకాశముంది. ట్రెండ్ ఉదయం 8.30 గంటల నుంచి ప్రారంభమయినా తొలి ఫలితం మాత్రం కృష్ణా జిల్లాలోని నందిగామ, మచిలీపట్నం, పామర్రు నియోజవర్గాల నుంచే వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గం ఫలితం కూడా వెంటనే వచ్చే అవకాశముందంటున్నారు.

# రండి.. మరో అవకాశం

చిత్తూరు : ఆధార్ జారీకి రుజువుగా ఎలాంటి పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేకపోవడంతో 2016 వరకు పౌరులు మౌఖికంగా పేర్కొన్న వివరాల ఆధారంగానే కార్డులు ఇచ్చారు. వ్యక్తుల పేర్లు, ఇతర వివరాలు, ఓటరు గుర్తింపు కార్డు, విద్యార్హత ధ్రువపత్రాల్లో ఒకలా.. ఆధార్‌లో మరోలా ఉండటంతో తలనొప్పిగా మారింది. బ్యాంకు ఖాతాలు, రేషన్ కార్డులతో పాటు ప్రతి పథకానికి ఆధార్‌ను అనుసంధానం చేయడంతో అప్‌డేట్ అవసరం ఏర్పడింది. ఇతర ధ్రువపత్రాల్లో ఉన్నట్లుగా పేరు, చిరునామా, చరవాణి, ఇతర వివరాల్ని అప్‌డేట్ చేసుకోవాలంటూ పేర్కొంటోంది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 23 రకాల సంక్షేమ పథకాలకు ఆధార్ కీలకం కావడంతో అప్‌డేట్ తప్పనిసరి.


**జిల్లాలో 45 లక్షల ఆధార్ కార్డులు..**

గణాంకాల ప్రకారం జిల్లాలో 45 లక్షల ఆధార్ కార్డులు ఉన్నాయి. సచివాలయాల పరిధిలో 123 ఆధార్ సేవాకేంద్రాలు ఉన్నాయి. ఇవి కాకుండా బ్యాంకులు, బీఎస్ఎన్ఎల్ కార్యాలయాల్లోనూ ఆధార్ కేంద్రాలు ఉన్నాయి. అప్‌డేట్ కోసం పదేళ్ల కిందట పొందిన వారు ఆయా కేంద్రాలకు పరుగులు తీస్తున్నారు. బయోమెట్రిక్, డెమోగ్రఫిక్ అప్‌డేట్, డాక్యుమెంట్ అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంది. దీనికోసం సదరు కేంద్రాల్లో నిర్ణీత రుసుముల్ని చెల్లించాలి.

**జిల్లాలో అప్‌డేట్ చేసుకున్నవారి వివరాలిలా..**

సచివాలయాల పరిధిలోని ఆధార్ సేవా కేంద్రాల ద్వారా 22 వేల మంది, బయోమెట్రిక్ అప్‌డేట్ 60 వేల మంది, డెమోగ్రఫిక్ అప్‌డేట్‌ను 21 వేల మంది చేసుకున్నారు. దీంతోపాటు బ్యాంకులు, బీఎస్ఎన్ఎల్, తపాలా కార్యాలయాల్లోని కేంద్రాల ద్వారానూ లక్షలాది మంది తమ వివరాలు అప్‌డేట్ చేసుకున్నారు. అప్‌డేట్ చేసుకోనివారిని గుర్తించి, అవగాహన కల్పించేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది.

# అవును.. తప్పు చేశాం: రఫా దాడిపై ఇజ్రాయెల్ ప్రధాని తీవ్ర విచారం



టెల్ అవీవ్: రఫాపై ఇజ్రాయెల్ బలగాలు జరిపిన మారణహోమం.. అమాయక పాలస్తీనియన్లు చనిపోవడం ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తప్పు చేశామని పార్లమెంటులో ప్రకటన చేశారు. "సాధారణ పౌరులకు ఎలాంటి హాని చేయకూడదని అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తున్నాం. అయినప్పటికీ ఈ విషాదకర ఘటన జరిగింది. దీనిపై దర్యాప్తు చేస్తాం" అని పేర్కొన్నారు. అలాగని అంతర్జాతీయ ఒత్తిడికి లొంగే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అంతిమ విజయం సాధించేవరకు యుద్ధం ఆపబోమని తెలిపారు. మరోవైపు హమాస్ కమాండర్లు ఉన్నారన్న సమాచారంతోనే దాడి చేశామని.. ఈ ఘటనపై దర్యాప్తు జరుపుతామని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. రఫాపై దాడిని తక్షణం నిలిపివేయాలని ఒకవైపు అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) ఆదేశాలిచ్చినా, మరోవైపు అమెరికా సహా ప్రపంచమంతా కోరుకుంటున్నా ఇజ్రాయెల్ పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో.. సురక్షిత ప్రాంతంగా ఇజ్రాయెలే ప్రకటించిన తల్ అల్ సుల్తాన్ ప్రాంతంలో దాడులు జరిపింది. అప్పటికే అక్కడ గుడారాలు వేసుకుని ఉన్న పాలస్తీనా ప్రజలు మృతి చెందారు. ఆదివారం రాత్రి రఫాపై జరిగిన ఈ భీకర వైమానిక దాడిలో 45 మంది పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. 60 మందికి గాయాలయ్యాయి. ప్రాణాలు కోల్పోయిన వారిలో సగం మంది మహిళలు, చిన్నారులే. ఇప్పటివరకు గాజా పోరులో అత్యంత పాశవికమైన దాడుల్లో ఒకటిగా దీన్ని పేర్కొంటున్నారు. ఈ దాడికి సంబంధించి హృదయ విదారక దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. ప్రపంచం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది.

**మిత్రదేశాల ఖండన**

ఇజ్రాయెల్‌కు అత్యంత సన్నిహిత దేశాలైన అమెరికా, ఫ్రాన్స్ సహా స్పెయిన్, ఇటలీ, ఐర్లాండ్, నార్వే, ఈజిప్టు, ఖతార్, తుర్కియేలు తీవ్ర స్వరంతో ఖండించాయి. ''ఈ ఆపరేషన్లను ఆపాలి. అంతర్జాతీయ చట్టాలను గౌరవించాలి. తక్షణం కాల్పుల విరమణ పాటించాలి" అని 'ఎక్స్' వేదికగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మెక్రాన్ పేర్కొన్నారు. మరోవైపు.. "భూమి మీద ఉన్న నరకం గాజా, గత రాత్రి జరిగిన దాడి ఇందుకు మరో సాక్ష్యం" అని పాలస్తీనా శరణార్థులకు సంబంధించిన ఐక్యరాజ్యసమితి సంస్థ యూఎన్ఆర్‌డబ్ల్యూఏ పేర్కొంది.

# ఎన్టీఆర్ జయంతి: ఆ సంకల్పం తీసుకుందాం.. చంద్రబాబు, లోకేష్ ఆసక్తికర పోస్టులు!




అమరావతి : స్వర్గీయ నందమూరి తారకరామారావు 101వ జయంతి నేడు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా, దేశ, విదేశాల్లో ఉన్న ఎన్టీఆర్ అభిమానులు సైతం ఆయనను స్మరించుకుంటున్నారు. ఘనంగా ఆయనకు నివాళులు అర్పిస్తున్నారు. ఇప్పటికే జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ తో పాటు కుటుంబ సభ్యులు హైదరాబాద్లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఎన్టీఆర్ కు ఘన నివాళులర్పించారు. టిడిపి అధినేత చంద్రబాబు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు అయిన ఎన్టీఆర్ ను నేడు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు. చంద్రబాబు ఎన్టీఆర్ ను ఉద్దేశించి తెలుగు వెలుగు, తెలుగు జాతికి స్ఫూర్తి, కీర్తి.. అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆ మహనీయుడి 101వ జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ అన్నగారి సేవలను స్మరించుకుందామని ట్వీట్ చేశారు. క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలనే తపనే ఒక సామాన్య రైతు బిడ్డ అయిన తారక రాముడిని మహా నాయకునిగా తీర్చిదిద్దాయని చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని త్రికరణ శుద్ధిగా నమ్మిన ఎన్టీఆర్...తెలుగుదేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటి సారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారని కితాబి చ్చారు. పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపిన ఘనత ఎన్టీఆర్ దే అన్నారు. సంక్షేమంతో పాటే అభివృద్ధికి, పాలనా సంస్కరణలకు కూడా బాటలు వేశారని, ప్రజల వద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజలకు సేవకుడు అని చాటి చెప్పారన్నారు. ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పనిచేసిన ఎన్టీఆర్ అన్ని వర్గాల ప్రజలకు ఆత్మబంధువు అయ్యారన్నారు. పేదరికం లేని రాష్ట్రం కోసం, తెలుగు జాతి వైభవం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం...ఆయన జయంతి సందర్భంగా ప్రతి అడుగూ ప్రజల కోసం అనే సంకల్పం తీసుకుందాం అని చంద్రబా బు పేర్కొన్నారు. ఇక మరోవైపు నారా లోకేష్ కూడా ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు. ఈ పోస్టులో లోకేష్ తెలుగుజాతి కీర్తి కిరీటం, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు శ్రీ నందమూరి తారకరామారావు గారి జయంతి సందర్భంగా ఆ మహా నాయకుడిని స్మరిస్తూ ఘనంగా నివాళులు అర్పి స్తున్నాను అంటూ పేర్కొన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, ప్రజల సంక్షేమ ం కోసం రాష్ట్ర అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగు ప్రేక్షకుల ఆరాధ్య కథానాయకుడు కూడా ఆయనే అన్నారు. అన్నయ్య ఎన్టీఆర్ గారి ఆశయ సాధనే తెలు గుదేశం పార్టీ అజెండా అని, తాతయ్య నందమూరి తారకరామారావు గారే నాకు నిత్య స్ఫూర్తి అని లోకేష్ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు.

# హెచ్‌డీ రేవణ్ణపై కిడ్నాప్ కేసు.. ముందస్తు బెయిల్ దాఖలు చేసిన భార్య



న్యూఢిల్లీ : లైంగిక నేరాల ఆరోపణల తర్వాత గత నెలలో జర్మనీకి పారిపోయిన ప్రజ్వల్ రేవణ్ణ తల్లి భవానీ రేవణ్ణ.. తన భర్తను ఇంతకుముందు అరెస్టు చేసిన కిడ్నాప్ కేసులో ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. హెచ్‌డి రేవణ్ణను ఏప్రిల్ 29న ఇంటి పనిమనిషిని కిడ్నాప్ చేసిన ఆరోపణలపై ఈ నెల ప్రారంభంలో అరెస్టు చేశారు. హెచ్‌డి రేవణ్ణ కిడ్నాప్ చేసిన మహిళ తమ ఇంటిలో పని చేస్తుందని.. ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ కూడా అత్యాచారానికి పాల్పడ్డారని బాధితురాలి కుమారుడు తెలిపాడు. ఈ క్రమంలో.. హెచ్‌డి రేవన్నపై ఎఫ్ఐఆర్ దాఖలు చేశాడు. దాని ఆధారంగా అతన్ని అరెస్టు చేశారు. ఆ తర్వాత మే 14న స్థానిక కోర్టు హెచ్‌డి రేవణ్ణను బెయిల్‌పై విడుదల చేసింది. ఇదిలా ఉంటే.. హెచ్‌డి రేవణ్ణ అతని కుమారుడిపై లైంగిక నేరాల ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ కస్టడీకి పంపింది. ఆ తరువాత జ్యుడీషియల్ కస్టడీకి పంపించారు. ఈ క్రమంలో.. ప్రజ్వల్ రేవణ్ణ ఈరోజు ఓ ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం పోలీసుల ఎదుట లొంగిపోతానని ప్రజ్వల్ రేవణ్ణ ఓ ప్రకటన విడుదల చేశారు. కాగా.. ప్రతిపక్షాలు తనను ఒంటరి వాడిని చేస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీతో సహా ప్రతిపక్ష నేతల వ్యాఖ్యలు తనను నిరాశకు గురిచేశాయని పేర్కొన్నారు. "నేను నా తల్లిదండ్రులకు క్షమాపణలు చెబుతున్నాను. నేను డిప్రెషన్‌లో ఉన్నాను. నేను (భారత్‌కు తిరిగి) వచ్చి మే 31 (శుక్రవారం) సిట్ (రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం) ముందు హాజరవు తాను" అని ప్రజ్వల్ రేవణ్ణ చెప్పాడు. "నేను నా శక్తి మేరకు సహకరిస్తాను. అన్ని సమాధానాలు అందిస్తాను. న్యాయ వ్యవస్థపై నాకు పూర్తి నమ్మకం ఉంది. నాపై ఉన్న ఈ తప్పుడు కేసుల నుండి నేను బయటకు వస్తాను. నాకు భగవంతుడు, నా కుటుంబం యొక్క ఆశీర్వాదం ఉంది." అని ప్రజ్వల్ రేవణ్ణ చెప్పారు.

# పిన్నెల్లికి ఇవాళ హైకోర్టు బెయిల్ ఇస్తుందా ?




అమరావతి : ఏపీలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా మాచర్లలోని పాల్వాయి గేట్ పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనలో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బెయిల్ వ్యవహారంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఇప్పటికే ఈవీఎం ధ్వంసం కేసులో అరెస్టు కాకుండా ముందస్తు బెయిల్ పొందిన పిన్నెల్లిని హత్యాయత్నం సహా మరో మూడు కేసులు వెంటాడుతున్నాయి. దీంతో వీటిలోనూ ముందస్తు బెయిల్ కావాలని దాఖలు చేసిన పిటిషన్ పై ఇప్పటికే విచారణ ముగిసింది. ఇవాళ హైకోర్టు తీర్పు ప్రకటించబోతోంది. పోలింగ్ రోజు మాచర్లలో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనల్లో పిన్నెల్లి పాత్రపై పోలీసులు పక్కా ఆధారాలు సేకరించారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసంతో పాటు టీడీపీ ఏజెంట్ శేషగిరిరావు, మరో మహిళపై దాడులు, సీఐపై హత్యాయత్నం వంటి ఘటనల్లో పిన్నెల్లి నేరుగా పాల్గొనడంతో ఆయనపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసులు పెట్టారు. దీంతో పిన్నెల్లి హైకోర్టును ఆశ్రయించారు. అయితే పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాత్రం ఆయన బెయిల్ ను వ్యతిరేకించారు. నిన్న జరిగిన వాదనల్లో పిన్నెల్లిపై హత్యాయత్నంతో పాటు తీవ్ర కేసులున్నాయని వాదించారు. అలాగే ఈ కేసులో బాధితులుగా ఉన్న వారు కూడా పిన్నెల్లికి ఇప్పుడు బెయిల్ ఇస్తే కౌంటింగ్ రోజు హింస పునరావృతం అయ్యే అవకాశం ఉందని, తమను భయభ్రాంతులు చేసే అవకాశముందని వాదించారు. దీంతో పిన్నెల్లికి ఈ మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ పై హైకోర్టు తీసుకోబోయే నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇవాళ మధ్యాహ్నం పిన్నెల్లి బెయిల్ పై హైకోర్టు తన తీర్పు ప్రకటించనుంది. దీని ఆధారంగా పిన్నెల్లి మాచర్లకు తిరిగి వచ్చేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు.

# జూన్4న రాష్ట్ర వ్యాప్తంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుకు ఈసీ ఆదేశం




అమరావతి : దేశంలో సార్వత్రిక ఎన్నికలు ముగింపు దశకు చేరడంతో వచ్చే నెల 4 వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఈసీ ఏర్పాట్లు చేస్తోంది. కౌంటింగ్ ఏర్పాట్లను న్యూ ఢిల్లీ నిర్వచన్ సదన్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ పర్యవేక్షించారు. ఎన్నికల సంఘం మార్గ దర్శకాలను పాటిస్తూ ఖచ్చితమైన ఫలితాలను వేగంగా ప్రకటించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ సూచించారు. జూన్ 4 వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేసుకోవాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఆదేశించారు. ఎన్నికల ఫలితాల ప్రకటన విషయంలో ఏమాత్రం జాప్యం చేయొద్దని సూచించారు. జూన్ 4న ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా జరిగేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఏపీలో కొన్ని చోట్ల ఎన్నికలకు సంబంధించిన హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 20 కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు బలగాలు కేటాయించామని, పికెట్లు ఏర్పాటు చేస్తున్నామని ఎన్నికల ప్రధాన అధికారి తెలిపారు. సున్నితమైన కేంద్రాలను గుర్తించడంతో పాటు, సమస్యలు సృష్టిస్తున్నట్లు అనుమానిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుంటున్నట్టు చెప్పారు. ఎన్నికల ఫలితాల రోజు 'డ్రై డే'గా అమలు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మద్యం అందుబాటులో ఉండదని సీఈఓ మీనా స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు రోజు ఈవీఎంలను భద్రపర్చిన స్ట్రాంగ్ రూమ్ల వద్ద క్రౌడ్ మేనేజ్మెంట్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత పాస్ లేకుండా ఎవరినీ అనుమతించవద్దని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పవర్ బ్యాక్అప్, ఫైర్ సేఫ్టీ పరికరాలను సిద్దంగా ఉంచుకోవాలని, అత్యవసర ఆరోగ్య సేవలు అందజేసేందుకు అంబులెన్సులను కూడా సిద్దంగా ఉంచుకోవాలన్నారు. ఈవీఎంలలో పోల్ అయిన ఓట్ల లెక్కింపుకు సంబందించి ఎన్నికల అధికారులు, సిబ్బందికి ముందస్తుగానే శిక్షణ నివ్వాలని, సుశిక్షితులైన ఎన్నికల సిబ్బందితో పాటు కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానర్ వంటి ఐ.టి. పరికాలను ముందస్తుగా ఓట్ల లెక్కింపు కేంద్రాల సిద్దంగా ఉంచుకోవాలన్నారు. కౌంటింగ్ రోజు లెక్కించే ఈవీఎంలను ఎడాపెడా పడేయకుండా ఒక క్రమ పద్దతిలో తీసుకురావడం, ఓట్ల లెక్కింపు పూర్తి అయిన తదుపరి "లెక్కింపు పూర్తి అయినట్లుగా" ఆయా ఈవీఎం లపై మార్కుచేస్తూ వెంటనే వాటిని సీల్ చేసి ఒక క్రమపద్దతిలో సురక్షితంగా భద్రపర్చాలని సూచించారు. అనవసరంగా ఈవీఎం లను అటూ ఇటూ తరలించొద్దని, ఎలక్ట్రానిక్ ట్రాన్సఫర్ పోస్టల్ బ్యాలెట్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను చక్కగా నిర్వహించాలని, వాటి లెక్కింపుకు సంబందించి ప్రత్యేకంగా టేబుళ్లను, స్కానర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్నికల ఫలితాలను ప్రకటించే విషయంలో ఏమాత్రము ఆలశ్యం చేయవద్దని, డిస్‌ప్లే బోర్డుల ద్వారా ఎప్పటి కప్పుడు ఖచ్చితమైన ఎన్నికల ఫలితాలను ప్రకటించాలని సూచించారు.

**స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రత కట్టుదిట్టం**

స్ట్రాంగ్ రూంల భద్రతకు 3 టైర్ భద్రతను ఏర్పాటు చేసినట్టు సీఈఓ తెలిపారు. ఈవీఎంలు ఉంచిన స్ట్రాంగ్ రూం వద్ద సీసీ కెమరాలను అమర్చామని, అభ్యర్థులు వారి తరుపున ప్రతినిధులు కానీ ఎప్పటికప్పుడు పరిశీలించుకునేందుకు డెక్ మెన్ హాలులో కంట్రోల్ రూంను కూడ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అభ్యర్థులు లేదా వారి తరుపున ప్రతినిధులు కానీ రోజుకు రెండు సార్లు స్ట్రాంగ్ రూంలను ఫిజికల్ గా పరిశీలించుకునేందుకు అవకాశం కల్పించినట్టు చెప్పారు. పోలింగ్ తరువాత అక్కడక్కడ జరిగిన సంఘటనలు దృష్టిలో పెట్టుకొని కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రానికి 20 కంపెనీల బలగాలు కేటాయించటం జరిగిందని, రాష్ట్రంలో పికెట్లు ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో సున్నితమైన ప్రాంతాలను గుర్తించి, ఘర్షణలకు పాల్పడే అనుమానితులను గుర్తించి వారిపై అవసరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. పల్నాడు జిల్లాలో పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని చెప్పారు.

# గోదారి.. అభివృద్ధి చేస్తే ప్రగతికి రహదారి?



అమరావతి : గోదావరి.. ఏపీకి జీవనాడి. ఈ పుణ్యనది మూడు, నాలుగు రాష్ట్రాల గూండా ప్రవహించి ఏపీకి చేరినా.. ఏపీలోనే ఎక్కువగా ప్రవహిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌కే తన జలవనరులు అందిస్తుంది. అయితే.. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవడంలోనే ఆంధ్రప్రదేశ్ విఫలమవుతోంది. నదీతీరాలలోనే నాగరికత విలసిల్లిందన్నది చరిత్ర చెబుతున్నమాట. ఏపీలో వందల కిలోమీటర్ల కొద్దీ గోదావరి తీరం ఉన్నా.. దాని అభివృద్ధిలో మాత్రం ప్రభుత్వాలది ఆది నుంచి చిన్నచూపే. గోదావరి పరివాహక అభివృద్ధి.. ఈ మాట ప్రతి ప్రభుత్వం చెబుతోంది. కానీ చేతల్లోనే ఆచరణ కరవవుతోంది. ఎప్పుడు ఏ ప్రభుత్వం వచ్చినా.. తూర్పుగోదావరిలోని గోదావరి పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధిచేస్తామని చెబుతున్నారు కానీ.. చేయడం లేదు. కానీ గోదావరి తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే ముంపు ప్రాంతాలు తగ్గడంతోపాటు.. పర్యాటక రంగం కూడా బాగా అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రానికి ఆదాయం సమకూరుతుంది. గోదావరి తీరంలో మన రాష్ట్రంలో ఎన్నో పట్టణాలు ఉన్నాయి. పాపికొండలు వంటి సుందర ప్రాంతాలు ఉన్నాయి. అంతేకాదు.. ఎన్నో ఆధ్యాత్మిక క్షేత్రాలు ఉన్నాయి. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి ఇప్పటి వరకూ గోదావరి తీరంలో ఎన్నో సినిమాలు షూటింగులు జరుపుకున్నాయి. సరిగ్గా ప్రోత్సహిస్తే.. రాజమండ్రి కేంద్రంగా సినీ పరిశ్రమ విస్తరణకూ అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. కావాల్సిందల్లా నేతల చొరవ మాత్రమే. నదీ తీర ప్రాంతాలను అభివృద్ధి చేయకపోగా.. గోదావరి తీర ప్రాంతాలను కలుషితం చేయడంలో మాత్రం ముందున్నాం. తీర ప్రాంతాల్లో ఏర్పాటైన అనేక పరిశ్రమలు నేరుగా వ్యర్థాలను గోదావరిలో వదలుతూ కలుషితం చేస్తున్నాయి. వీటి ద్వారా అనేక జిల్లాలకు ప్రాణ నదిగా భావిస్తున్న సజీవ గోదావరి విష తుల్యం అవుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వాలు చొరవ చూపితే.. గోదావరి తీర ప్రాంతం పర్యాటక పరంగానూ.. సినీ రంగం పరంగానూ ఎంతో అభివృద్ధికి నోచుకునే అవకాశం ఉంది. ఆ దిశగా ప్రభుత్వాలు అడుగు వేసేదెన్నడో.. గోదావరి పులకించేదెన్నడో..?

# ఓడరేవు కారణంగా వారందరికీ తీవ్ర నష్టం జరుగనుందా..?



నెల్లూరు : జిల్లాలో ఉన్న కృష్ణపట్నం ఓడరేవు ఏడాదికి 75 మిలియన్ టన్నుల సరుకును రవాణా మేనేజ్ చేయగల స్థాయికి చేరుకుంది. ఈ నౌకాశ్రయం కృష్ణపట్నం పోర్ట్ కంపెనీ లిమిటెడ్ ఆధీనంలో ఉంది. ఈ కంపెనీ 92% హైదరాబాద్‌కు చెందిన సీవీఆర్ గ్రూప్ యాజమాన్యంలో ఉంది. కృష్ణపట్నం ఓడరేవు మోడర్న్ మార్వెల్ కాదు. ఈ ప్రదేశం వాస్తవానికి విజయనగర సామ్రాజ్య చక్రవర్తి కృష్ణదేవరాయల పాలనలో ఓడరేవుగా పనిచేసింది. కృష్ణపట్నం ఓడరేవులో బల్క్ మెటీరియల్స్ నుంచి కంటైనర్ల వరకు, లిక్విడ్ నేచురల్ గ్యాస్ వరకు అనేక రకాల కార్గోను నిర్వహించడానికి అంకితమైన టెర్మినల్స్ ఉన్నాయి. వర్షం పడినా, ఎండలు మండుతున్న కృష్ణపట్నం ఓడరేవు ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటుంది. పోర్ట్ షట్‌డౌన్ అయ్యే అవకాశాలు చాలా తక్కువ. దీనివల్ల సరుకులను నిత్యం సరఫరా చేయవచ్చు. ఈ ఓడరేవు రోడ్డు, రైలు, కన్వేయర్ బెల్ట్‌లు, సమర్థవంతమైన కార్గో నిర్వహణ కోసం పైప్‌లైన్‌ల ద్వారా అద్భుతమైన కనెక్టివిటీని కలిగి ఉంది. పెరుగుతున్న వాణిజ్య డిమాండ్లను తీర్చడానికి పోర్టును దశలవారీగా నిరంతరం అభివృద్ధి చేస్తున్నారు. అయితే నెల్లూరు ఓడరేవుగా పేరున్న ఆ మేరకు ప్రయత్నాలు జరగడం లేదు. ఓడ రేవును అభివృద్ధి చేసినా.. దానిని ప్రైవేటు సంస్థలకే అప్పచెప్పారు. దీని కారణంగా ఇక్కడ స్థానిక యువతకు ఇంపార్టెన్స్ అనేది లేకుండా పోయింది. మత్స్యకారులకు కూడా ఈ ఓడరేవు కారణంగా ఎలాంటి ప్రయోజనాలు ఉండటం లేదు. పోర్ట్ ఉద్యోగాలను క్రియేట్ చేస్తోంది కానీ స్థానికంగా చాలా మందికి ప్రత్యేక నైపుణ్యాలు లేక వాటిని అందిపుచ్చుకోలేకపోతున్నారు. యువకులకు అనుభవం లేక పొడరేవుల ఉద్యోగాలు పొందలేకపోతున్నారు. పోర్ట్ కొన్ని పరిశ్రమలు లేదా పాత్రలకు అనుకూలంగా ఉండవచ్చు, విభిన్న కెరీర్ మార్గాలను కోరుకునే యువకులకు అవకాశాలను పరిమితం చేస్తుంది. ఓడరేవు నిర్మాణం, ఆపరేషన్ చేపల ఆవాసాలు, సాంప్రదాయ ఫిషింగ్ ప్రాంతాలకు అంతరాయం కలిగిస్తాయి, దీనివల్ల మత్స్యకారుల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం పడుతుంది. పెరిగిన షిప్పింగ్ ట్రాఫిక్, కార్గో నిర్వహణ నీటి కాలుష్యానికి దారితీస్తుంది, చేపల జనాభా, సముద్ర పర్యావరణ వ్యవస్థలకు హాని కలిగిస్తుంది.

# పుణె కేసులో పోలీసుల మాస్టర్‌ప్లాన్ : అడ్డంగా దొరికిపోయిన డాక్టర్లు



న్యూఢిల్లీ : పుణెలో ఓ సంపన్న బాలుడు తప్పతాగి హైస్పీడు కారుతో యాక్సిడెంట్ (%ూబఅవ ఝుతీ జతీఝంష్ట్ర%) చేసి ఇద్దరు టెకీల ప్రాణాలు తీసిన కేసులో కీలక విషయాలు వెలుగు చూస్తున్నాయి. తాజాగా నిందితుడి రక్తనమూనాలు మార్చేసేందుకు డబ్బును ఎలా, ఎంత చేతులు మారాయన్న విషయం బయటపడింది. ప్యూన్‌గా పనిచేసే అతుల్ ఘట్‌కాంబ్లే ఈ మొత్తం వ్యహారానికి మధ్యవర్తిగా వ్యవహరించినట్లు తేలింది. అంతేకాదు.. పోలీసులు వీరిని ముందే అనుమానించి కౌంటర్ ఆపరేషన్ నిర్వహించగా వైద్యులు అడ్డంగా దొరికిపోయారు. ఈ కేసులో ఇప్పటికే సాసూన్ ఆస్పత్రి వైద్యులు అజయ్ తావ్‌రే, శ్రీహరి హల్నోర్, అతుల్‌ను అరెస్టు చేశారు.

**ఏకంగా డాక్టర్ల రక్తనమూనాలే..**

ప్రమాదం జరిగిన రోజు డాక్టర్ తావ్‌రే, నిందితుడి తండ్రి ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా నిందితుడి రక్తనమూనాలను మార్చేస్తే భారీ మొత్తం ఇచ్చేందుకు డీల్ కుదిరింది. ఈ నేపథ్యంలో తావ్‌రే తన ప్లాన్ కూడా అతడికి వివరించాడు. నిందితుడైన బాలుడి రక్త నమూనాలకు బదులు వేరే డాక్టర్ నమూనాలను ఆ స్థానంలో పెడతామని వెల్లడించాడు. వైద్య పరీక్షల్లో ఆల్కహాల్ ఆనవాళ్లు బయటపడ కూడదనే ఇలా చేశారు. ఈ వ్యవహారంలో డబ్బులు తీసుకొచ్చిన ప్యూన్ విచారణ సందర్భంగా ఒక దశలో ఆవేశంతో.. 'నన్ను ఇరికించారు కదా.. ఎవరినీ వదలను.. అందరినీ లాగుతా' అంటూ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

**డాక్టర్ శ్రీహరే మార్చేశారు..**

ఈ వ్యవహారంపై పుణె పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ "ప్రమాదం జరిగిన రోజు ఉదయం 11 గంటలకు సాసూన్ ఆస్పత్రిలో బాలుడి రక్త నమూనాలు సేకరించాం. కానీ, అక్కడ వాటిని చెత్తబుట్టలో పారేశారు. మరో వ్యక్తి రక్తం తీసి దానిని పరీక్షలకు పంపారు. హెచ్‌వోడీ తావ్‌రే సూచనల మేరకు చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీహరి హల్నోర్ ఈ పనిచేసినట్లు తేలింది" అని వివరించారు. ఇక ఆ పరీక్షల్లో ఆల్కహాలు ఆనవాళ్లు రాలేదు.

**పోలీసులకు ముందే అనుమానం..**

సాసూన్ ఆస్పత్రిలో తీసిన బ్లడ్ శాంపిల్స్‌లను మార్చేసే అవకాశం ఉందని దర్యాప్తు బృందాలు ముందే అనుమానించాయి. దీంతో నిందితుడైన బాలుడి నుంచి ఆదివారం ఉదయం మరో సారి రహస్యంగా రక్తనమూనాను సేకరించి అంద్‌లోని జిల్లా ఆస్పత్రిలోని ఫోరెన్సిక్ విభాగానికి పంపారు. మే 20వ తేదీన రెండు రక్తనమూనాల స్వాబ్స్‌ను రాష్ట్ర ఫోరెన్సిక్ ల్యాబ్‌లో డీఎన్ఏ పరీక్షలకు పంపారు. మే 21 బాలుడి తండ్రిని అరెస్టు చేసి అతడి రక్తనమూనాను డీఎన్ఏ పరీక్షకు పంపారు. ఈ మూడు పరీక్షల నివేదికలు మే 26న వచ్చాయి. సాసూన్ ఆస్పత్రిలో తీసిన రక్త స్వాబ్‌తో బాలుడి తండ్రి డీఎన్ఏ సరిపోలలేదు. పోలీసులు రహస్యంగా ఆంధ్ ఆస్పత్రికి పంపిన రెండో రక్తనమూనా స్వాబ్‌తో మ్యాచ్ అయింది. ఫలితంగ సాసూన్ ఆస్పత్రి వైద్యులు అడ్డంగా దొరికిపోయారు. నిందితుడికి తొలుత నిర్వహించిన భౌతిక పరీక్షల అనంతరం వైద్యులపై అనుమానం వచ్చినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. దీంతోపాటు రక్తనమూనాలు మార్చే ప్రమాదం ఉందని ఇంటెలిజెన్స్ సమాచారం అందిందన్నారు. డాక్టర్ల తీరుపై మహారాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ముగ్గురు సభ్యుల కమిటీని నియమించింది. ఆ బృందం సాసూన్ ఆస్పత్రికి వచ్చి విచారణ చేపట్టనుంది. అనంతరం నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది.

ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# పసిడి ప్రియులకు బ్యాడ్ న్యూస్.. మళ్లీ పెరిగిన ధర!



అమరావతి : ఇటీవల కాలంలో బంగారం కొనుగోలు చేయాలనుకునే పసిడి ప్రియులకు ధరలు ఏ స్థాయిలో కొండెక్కి కూర్చుంటున్నయో అందరికి తెలిసిందే. ముఖ్యంగా ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నుంచి బంగారం ధరలు క్రమంగా పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఈ క్రమంలోనే తగ్గుతూ పెరుగుతూ వస్తున్న బంగారం ధరలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. అయితే గత పది రోజులుగా బంగారం ధరలు భారీగా దిగివచ్చి పసిడి ప్రియులకు ఊరటనిచ్చిన విషయం తెలిసిందే. కానీ, తాజాగా బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ఓ బ్యాడ్ న్యూస్ అనే చెప్పవచ్చు. ఎందుకంటే నేడు బంగారం ధర ఒక్కసారిగా పెరిగిపోయింది. కాగా, నేడు తులం బంగారం ధర ఎంతో తెలుసుకుందాం. తాజాగా బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ఓ బ్యాడ్‌న్యూస్. ఎందుకంటే గత పది రోజులుగా వరుసగా దిగివచ్చిన బంగారం ధరలు ఇవాళ మళ్లీ పెరిగాయి. పైగా నేడు తులం బంగారం రేటు రూ.250 వరకు పెరిగింది. అయితే అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం ధరలు పెరగడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఇలా వరుసగా ధరలు తగ్గడంతో గిరాకీ సైతం పెరిగినట్లు సమాచారం. అయితే అంతర్జాతీయ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు రికార్డ్ స్థాయికి మళ్లీ పరుగులు పెడుతున్నాయి. ఇక ఈరోజు స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 2351 డాలర్ల వద్దకు చేరింది. అలాగే స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు 31. 64 డాలర్లు పలుకుతోంది. అలా చూసుకుంటే.. ప్రస్తుతం రూ. 83. 138 వద్ద అమ్ముడవుతోంది. ఇక అంతర్జాతీయ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు రికార్డ్ గరిష్ఠాలవైపు మళ్లీ పరుగులు పెడుతున్నాయి. అయితే నేడు హైదరాబాద్ బులియన్ మార్కెట్లో వెండి ధర రూ. 1500 మేర పెరిగింది. దీంతో కిలో వెండి రేటు ప్రస్తుతం రూ. 97 వేల 500 స్థాయికి చేరింది. ఇక ఢిల్లీలో మార్కెట్లో కిలో వెండి ధర చూస్తే ఇవాళ రూ. 1500 పెరిగి రూ. 93 వేల స్థాయికి చేరింది. అయితే, స్థానిక పన్నులను బట్టి వివిధ ప్రాంతాల్లో బంగారం, వెండి ధరల్లో కాస్త వ్యత్యాసం ఉంటుంది. అలాగే పైన పేర్కొన్న ధరల్లో ఎలాంటి పన్నులు లేవని గమనించాలి. ట్యాక్సులు కలుపితే బంగారం, వెండి ధరలు కాస్త పెరిగే అవకాశం ఉంటుంది. మరి, బంగారం కొనుగోలు చేసుకోవలనుకునే పసిడి ప్రియులకు ఒక్కసారిగా బంగారం ధర నేడు పెరిగిపోవడం పై మీ అభిప్రాయాలను కామెంట్స్ రూపంలో తెలియజేయండి.

# 'నాలుగేళ్లుగా నిద్రపోయారా? మీపై నమ్మకం లేదు' - గుజరాత్ ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం




గాంధీనగర్: గుజరాత్‌లోని రాజ్‌కోట్ వీడియో గేమ్‌జోన్ అగ్ని ప్రమాద ఘటనలో 28 మంది ఆహుతైన విషయం దేశవ్యాప్తంగా తీవ్ర విషాదం నింపింది. అందులో చిన్నారులు ఉండటం, వారంతా గుర్తించలేనివిధంగా కాలిపోవడం తీవ్రంగా కలచివేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో స్థానిక మునిసిపల్ అధికారుల తీరుపై ఆ రాష్ట్ర హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. అమాయకుల ప్రాణాలు కోల్పోయిన తర్వాత చర్యలు చేపడతామని చెబుతోన్న రాష్ట్ర యంత్రాంగంపై తమకు విశ్వాసం లేదని పేర్కొంది. అగ్నిప్రమాదం కేసుపై గుజరాత్ హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. ఈసందర్భంగా రాజ్‌కోట్ మునిసిపల్ కార్పొరేషన్ (ఆర్ఎంసీ) అధికారులపై తీవ్ర స్థాయిలో మండిపడింది. "మీ పరిధిలో ఇంతటి భవనం ఉందని మీకు తెలియదా? కళ్లు మూసుకున్నారా? ఫైర్ సేఫ్టీ లేకుండా రెండున్నరేళ్లుగా ఇది ఉందని ఎలా చెబుతారు. టికెట్ వసూలు చేసేటప్పుడు వినోద పన్ను గురించి తెలియదా?" అని జస్టిస్ బైరెన్ వైష్ణవ్, జస్టిస్ దేవాన్‌దేశాయ్‌లతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. ఆ భవనం ప్రారంభ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ కూడా పాల్గొన్నట్లు మీడియా కథనాలను చూపిస్తూ.. ఆ అధికారులు ఎవరు? వాళ్లంతా ఆడుకోవడానికి అక్కడికి వెళ్లారా? అని ప్రశ్నించారు. ఆ గేమ్ జోన్ ఏర్పాటైనప్పటి (2021) నుంచి ఈ ప్రమాదం జరిగినంతవరకు రాజ్‌కోట్ కమిషనర్లుగా పనిచేసినవారంతా ఈ విషాదానికి బాధ్యత వహించాల్సిందేనని హైకోర్టు ధర్మాసనం స్పష్టంచేసింది. వారంతా వేర్వేరుగా అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. అనుమతుల కోసం టీఆర్‌పీ గేమ్ జోన్ తమను సంప్రదించలేదంటూ ఆర్ఎంసీ తరఫు న్యాయవాది వివరించే సమయంలో హైకోర్టు ధర్మాసనం ఈ ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ దురదృష్టకర సంఘటన నేపథ్యంలో.. దీనికి ఓ వ్యక్తిని బాధ్యుడిని చేసేందుకు ప్రభుత్వం ముందుకురావాలని, అప్పుడే కఠిన చర్యలు తీసుకోవచ్చని తెలిపింది. పిటిషనర్ చేసిన విన్నపంపై ధర్మాసనం స్పందిస్తూ.." కఠిన చర్యలు ఎవరు తీసుకుంటారు? రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంపై మాకు నమ్మకం లేదు. మేం ఆదేశాలిచ్చిన నాలుగేళ్ల తర్వాత కూడా.. ఇలా జరగడం ఇది ఆరోసారి. ప్రాణాలు కోల్పోవడాన్నే వాళ్లు కోరుకుంటారు. ఆ తర్వాత యంత్రాంగాన్ని పురమాయిస్తారు. ఫైర్ సేఫ్టీకి సంబంధించి ఓ పిల్‌పై గతంలో ఇచ్చిన ఆదేశాలపై ఏం చేశారు. నెలలుగా కార్పొరేషన్ ఏం చేస్తోంది' అని హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది.

**ఉన్నతాధికారులపై బదిలీ వేటు..**

అగ్నిప్రమాద ఘటనలో అధికారుల నిర్లక్ష్యంపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. రాజ్‌కోట్ మునిసిపల్ కార్పొరేషన్ చీఫ్ ఆనంద్ పటేల్, స్థానిక పోలీస్ కమిషనర్ రాజు భార్గవతోపాటు ఏసీపీ విధి చౌధరీ, డీసీపీ సుధీర్‌కుమార్ దేశాయ్‌లపై బదిలీ వేటువేసింది. ఈ ప్రమాదంలో అధికారుల నిర్లక్ష్యంపై రాష్ట్ర హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన గంటల వ్యవధిలో ఈ చర్యలు తీసుకోవడం గమనార్హం.

# ప్రపంచంలోనే తొలిసారిగా.. ఒకే వ్యక్తికి ఒకేసారి 3 రకాల వ్యాధులకు సర్జరీలు



హైదరాబాద్ : ప్రపంచంలోనే తొలిసారిగా ఫోర్టిస్ హాస్పిటల్ వైద్య బృందం ఒకే సమయంలో ఒక వ్యక్తికి మూడు రకాల వ్యాధులకు సంక్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. గుండె జబ్బులు, పెద్దప్రేగు క్యాన్సర్, పిత్తాశయ రాళ్లతో బాధపడుతున్న 44 ఏళ్ల వ్యక్తికి కన్నింగ్‌హామ్ రోడ్‌లోని ఫోర్టిస్ హాస్పిటల్‌లో మూడుసార్లు విజయవంతంగా శస్త్రచికిత్స జరిగింది. ఇది ప్రపంచంలోనే మొదటిసారి. ఫోర్టిస్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డా. డాక్టర్. వివేక్ జావలి, మినిమల్ యాక్సెస్ అండ్ బారియాట్రిక్ సర్జరీ డైరెక్టర్. జీఐ గణేష్ షెనాయ్ వైద్యుల బృందం ఈ సర్జరీని విజయవంతంగా పూర్తి చేసింది. ఈ మేరకు డా. వివేక్ జవలి మాట్లాడుతూ.. కొప్పరానికి చెందిన (44) అనే వ్యక్తికి గుండె సమస్య వచ్చింది. అతడిని చికిత్స నిమిత్తం ఫోర్టిస్ ఆసుపత్రిలో చేర్చారు. అతనికి కరోనరీ ఆర్టరీ బైపాస్ సర్జరీ అవసరమైంది. బాధితుడు గత కొంతకాలంగా కడుపు నొప్పిని అనుభవిస్తున్నట్లుగా చెప్పాడు. దీని కోసం అతడికి అల్ట్రాసౌండ్ పరీక్షను నిర్వహించారు. ఈసారి అతడి పిత్తాశయంలో రాయి ఉన్నట్లు గుర్తించారు. అందుకే మళ్లీ పరీక్షించగా పెద్దపేగు క్యాన్సర్ కూడా ఉన్నట్లు తేలింది. పెద్దప్రేగు క్యాన్సర్ అతనికి చాలా హాని చేస్తుంది. కాబట్టి అతనికి గుండె బైపాస్ సర్జరీతో పాటు కోలన్ క్యాన్సర్ సర్జరీ అవసరమైంది. అయితే హార్ట్ బైపాస్ సర్జరీ తర్వాత 3 నెలల పాటు ఏదైనా చికిత్స చేయించుకోవడం చాలా ప్రమాదకరం. అయితే మూడు నెలలపాటు, పెద్దపేగు క్యాన్సర్‌ను కూడా అలాగే వదలేయలేని పరిస్థితి నెలకొంది. కాబట్టి, బాధితుడికి గుండె బైపాస్ సర్జరీ, కోలన్ క్యాన్సర్ సర్జరీ, గాల్ బ్లాడర్ స్టోన్ రిమూవల్ సర్జరీలను ఒకేసారి చేయాల్సి వచ్చింది. అందుకు ఆ వ్యక్తి కుటుంబ సభ్యుల నుండి అంగీకారం తీసుకున్నారు. డాక్టర్ చెప్పినదాని ప్రకారం.. మొదట ఆఫ్-పంప్ కరోనరీ ఆర్టరీ బైపాస్ ప్రత్యేక సర్జికల్ టెక్నిక్ ద్వారా కరోనరీ ఆర్టరీ బైపాస్ సర్జరీ చేశారు. ఇదే టైమ్‌లో బేరియాట్రిక్ సర్జన్ డా. జి. %×%. గణేష్ షెనాయ్, లాపరోస్కోపిక్ టెక్నాలజీని ఉపయోగించి క్యాన్సర్ పేగు భాగాన్ని తొలగించడానికి లాపరోస్కోపిక్ ఎక్స్‌టెండెడ్ రైట్ హెమికోలెక్టమీని నిర్వహించాడు. లాపరోస్కోపిక్ కోలిసిస్టెక్టమీ ద్వారా పిత్తాశయ రాళ్లను కూడా విజయవంతంగా తొలగించాడు. ఈ సర్జరీలన్నీ 7 గంటల్లో జరిగాయి. శస్త్ర చికిత్స అనంతరం 15 రోజుల తర్వాత ఆసుపత్రి నుంచి అతన్ని డిశ్చార్జి చేసినట్టుగా చెప్పారు. ఇప్పుడు అతడు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నాడని వివరించారు.

# భాస్కర్‌రెడ్డీ.. నీ అవినీతిని ఆధారాలతో బయటపెడతా: పులివర్తి నాని



చంద్రగిరి: తాజా అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ చేయడం వల్ల వైకాపా ఆటలు సాగలేదని ఆ నియోజకవర్గ తెదేపా అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. ఆ అక్కసుతోనే తనపై దాడులు చేశారని ఆరోపించారు. తిరుపతిలోని పద్మావతి మహిళా వర్సిటీలో స్ట్రాంగ్ రూమ్ పరిశీలనకు వెళ్లి తిరిగి వస్తుండగా ఇటీవల నానిపై దాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ నెల 23న ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన ఆయన ఇవాళ తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పోలింగ్ రోజు, ఆ తర్వాతి రోజుల్లో నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో చోటు చేసుకున్న ఘటనలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు. వైకాపా ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఇసుక మాఫియా కారణంగా ఓ విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడని, దీనికి నిరసనగా అప్పట్లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తే చెవిరెడ్డి.. పోలీసుల్ని పంపించి దీక్షను భగ్నం చేశారని అన్నారు. 2014 ఎన్నికల నుంచీ ఆయన దొంగ ఓట్లతోనే నెట్టుకొస్తున్నారని విమర్శించారు. "ఈ ఎన్నికల్లోనూ రిగ్గింగ్ చేసి చంద్రగిరి వైకాపా అభ్యర్థి, కుమారుడు రోహిత్‌రెడ్డిని గెలిపించుకునేందుకు భాస్కర్‌రెడ్డి ప్రయత్నించారు. కానీ, వారి ఆటలు సాగలేదు. నేను 2004 నుంచి 2014 వరకు సంపాదించిన ఆస్తుల్ని అమ్ముకొని రాజకీయం చేశాను. తెదేపా కార్యకర్తలు, పార్టీ పెద్దల అండదండలతో నాయకుడిగా ఎదిగాను. అంతే తప్ప మీలా అడ్డదారులు తొక్కలేదు. 'జగన్ భజన' చేయలేదు. ఎర్రచందనం మాఫియా నడపలేదు. ఎర్రచందనం స్మగ్లర్లు కొనిచ్చిన కార్లలో తిరగలేదు. నీ అవినీతి భాగోతాన్ని ఆధారాలతో సహా బయటపెడతా. అన్ని ఆధారాలు నా దగ్గర ఉన్నాయి. కార్యకర్త స్థాయి నుంచి ప్రజా సమస్యలపై పోరాడి నాయకుడిగా ఎదిగా. ఆ సంగతి నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు. మీ సొంత ప్రయోజనాల కోసం తప్ప.. ప్రజల కోసం ఎప్పుడైనా పోరాడారా? నాపై దాడి చేసిన తర్వాతే నా కుటుంబ సభ్యులు స్పందించారు. నన్ను హతమారుస్తానని హెచ్చరించిన తర్వాతే నా భార్య బయటకొచ్చి మాట్లాడారు. అది కూడా ప్రజా సమస్యలపైన, మీ అవినీతిపైన మాట్లాడారే తప్ప.. వ్యక్తిగత విమర్శలు చేయలేదు. నా క్వారీలు, ఫ్యాక్టరీలు అక్రమంగా మూయించినా మిమ్మల్ని పన్నెత్తి మాటైనా అనలేదు. నాపై దాడి జరిగిన తర్వాత కార్యకర్తలు అదుపు తప్పుతారనే ఉద్దేశంతో అక్కడే ఉండి పరిస్థితి చక్కబడిన తర్వాత ఆస్పత్రికి వెళ్లాను. కాళ్లు విరగలేదని, డ్రామాలు చేస్తున్నాని అంటున్నావు. ఇది చాలా దారుణం. నీ కోసం పని చేసిన నాయకులకు, ఎంపీటీసీ, జడ్పీటీసీ టికెట్లు ఇచ్చేందుకు వేలం పాట పెట్టి.. డబ్బులు వసూలు చేసుకున్నావు. ఎప్పుడు ప్రెస్‌మీట్ పెట్టినా, నువ్వు, నీ కొడుకు తప్ప మీ పక్కన ఎవరికైనా స్థానం ఇచ్చారా? మీరా నీతులు చెప్పేది. నేను 2 సార్లు ఆత్మహత్యాయత్నం చేసుకున్నది వాస్తవమే. అది కేవలం ప్రజల కోసమే. ఓడిపోయినా ప్రజల మధ్యనే ఉన్నా. మీలా నియోజకవర్గాన్ని దోచుకోలేదు. పక్క రాష్ట్రాలకు పారిపోలేదు. 2019 ఎన్నికల నాటికి నాపై ఒక్క కేసు కూడా లేదు. ఇప్పుడు మాత్రం అక్రమంగా 28 కేసులు బనాయించారు. ఐదేళ్లు మీరు చేసిన అవినీతే ఇవాళ మిమ్మల్ని ఓడించబోతోంది. వైకాపా నాయకులు, కార్యకర్తల కుటుంబ సభ్యుల ఆవేదనే ఇవాళ నన్ను గెలిపిస్తోంది. ఈ ఎన్నికల్లో కచ్చితంగా గెలుస్తున్నా. ప్రజల మధ్యనే ఉంటా. వారికోసమే పని చేస్తా, నా తుదిశ్వాస వరకు చంద్రగిరి నియోజకవర్గ ప్రజల కోసం పని చేస్తా. నాపై దాడి చేసిన వారిని పోలీసులే పట్టుకుంటారు. చట్టం తనపని తాను చేసుకుపోతుంది. ఫలానా వాళ్లు దాడి చేశారని, వాళ్లను అరెస్టు చేయమని చెప్పను. ఇప్పటి వరకు అరెస్టయినవారిలో నలుగురికి ఈ కేసుతో ఎలాంటి సంబంధం లేదు. భాస్కర్‌రెడ్డి, మోహిత్‌రెడ్డి, రఘు, భానుకుమార్‌రెడ్డి నన్ను చంపాలని చూశారు. 70 మంది తెదేపా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారు. హత్యాయత్నానికి పాల్పడిన వైకాపా కార్యకర్తలను వదిలేశారు" అని పులివర్తి నాని ఆక్షేపించారు. కౌంటింగ్ సరిగా నిర్వహించేలా అధికారులు చూడాలని ఈ సందర్భంగా కోరారు.

# ఏపీ అధికారుల్లో ఆందోళనలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ బ్యూరో క్రసీలో ఓ గమ్మత్తైన వాతావరణం నెలకొంది. ఎన్నికలు జరిగిన ప్రతి సారి ఇది రివాజుగా మారింది. అప్పటి వరకు ఉన్న ప్రభుత్వంలో ఓ వెలుగు వెలిగిన అధికారులు ఎన్నికలు వచ్చాయంటే వారిలో గుబులు మొదలవుతుంది. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఇలా అధికారుల్లో ఆందోళనలు మొదలవుతున్నాయి. తాజాగా మే 13 ఎన్నికలు జరగడం, జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ఈ రకమైన వాతావరణం అధికారుల్లో నెలకొంది. ఎన్నికల్లో ఫలితాలు తారుమారైతే ఇప్పుడున్న ప్రభుత్వం కాకుండా కొత్త ప్రభుత్వం వస్తే ఇక మన పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుందనే ఆందో ళనల్లో ఉన్నారు. ఇది ఎక్కువుగా ఐఏఎస్ అధికారులు, డిప్యుటేషన్‌ల పై వచ్చిన సెంట్రల్ సర్వీసు అధికారులతో పాటు మరి కొందరు ఐపీఎస్ అధికారులు ఇదే భావనలో ఉన్నట్లు అధికార వర్గాల్లో టాక్ నడుస్తోంది. ఎన్నికల ముందు వరకు సీఎం జగన్‌ప్రభుత్వానికి ఎలాంటి ఢోకా లేదని, రెండో సారి కూడా జగన్ ప్రభుత్వమే వస్తుందని భావనలో ఉన్న ఉన్నతాధికారులు, ఎన్నికల ముందు, ఎన్నికల అనంతరం చోటు చేసుకున్న పరిణామాలు, పెరిగిన పోలింగ్ పర్సెంటేజీ, రాజకీయ విశేషకులు ఇలా ఎటు చూసినా తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి వస్తుందనే టాక్ వినిపిస్తుం టంతో ఇక ఇక్కడ నుంచి సర్దుకోవడం మంచిదనే భావనలో ఉన్నట్లు చర్చ సాగుతోంది. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే సమస్యలు చుట్టుముట్టుతాయని, వీటి నుంచి బయట పడాలంటే ఇక్కడ నుంచి సర్దుకోవడమే మంచిదనే ఆలోచనల్లో ఉన్నట్లు సచివాలయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

**రేల్వే శాఖకు పంపించండి**

కొంత మంది తెలంగాణకు, మరి కొంత మంది మదర్ డిపార్ట్‌మెంట్‌లకు వెళ్లేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు సమాచారం. వీరిలో ఇది వరకు ఆంధ్రప్రదేశ్ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా విధులు నిర్వహించి, ఎన్నికల ముందు బదిలీ అయిన వాసుదేవరెడ్డి ఒకరు. ఈయన ఇంటియన్ రైల్వే సర్వీసుకు చెందిన అధికారి. వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డిప్యుటేషన్‌పై వాసుదేవరెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చారు. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా పోస్టు వేయించుకున్నారు. సహజంగా ఎక్సైజ్ శాఖకు చెందిన సీనియర్ అధికారి గతంలో దీనికి ఎండీగా వ్యవహరించే వారు. జగన్ ప్రభుత్వంలో మాత్రం దానికి తిలోదకాలిచ్చి ఫారిన్ సర్వీసుల నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన అధికారికి ఈ పోస్టు కట్టబెట్టారు. దీనిపై అప్పట్లో ఎన్నో విమర్శలు వెల్లువెత్తాయి. ఈయన రైల్వే అధికారిగా గుంతకల్లు రైల్వే డివిజన్‌లో పని చేసారు. ఆ సమయంలో ప్రస్తుతం సీఎం కార్యాలయంలో పని చేస్తున్న ఒక వ్యక్తితో పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి రైల్వేస్ కు సంబంధించిన సమాచారాన్ని వైఎస్‌ఆర్‌సీపీకి చేరవేస్తూ ఆ పార్టీ నేతలకు చేరువయ్యారని, దీంతో ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వాసుదేవరెడ్డిని డిప్యూటేషన్‌పై ఏపీకి తీసుకొచ్చారనే విమర్శలు కూడా ఉన్నాయి. ప్రభుత్వానికి నచ్చిన అధికారి కాబట్టి మొదటి మూడేళ్ల డిప్యూటేషన్ గడువు ముగినినా, కేంద్రంలో తమ పరపతిని ఉపయోగించి మరో మూడేళ్ల పాటు వాసుదేవరెడ్డి డిప్యూటేషన్‌ను కొనసాగించేలా కేంద్రం నుంచి అనుమతులు తీసుకొచ్చారనే టాక్ కూడా ఉంది. ఎన్నిలకు ముందు ప్రతిపక్షాలు వాసుదేవరెడ్డిపై విమ్మలు చేస్తూ వచ్చాయి. ఎన్నికల సమయంలో వాసుదేవరెడ్డిని బదిలీ చేస్తూ.. వాసుదేవరెడ్డికి ఎలాంటి ఎన్నికలకు సంబంధించిన విధులు అప్పగించొద్దని ఎన్నికల సంఘం ఆదేశించింది.

**ఇదే బాటలో ఆర్థిక శాఖ అధికారులు**

ఆర్థిక శాఖ అధికారులు కూడా ఇదే బాటలో ఉన్నట్లు చర్చ ఉంది. ఆర్థిక శాఖ కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ, అదే శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, మరో ఐఏఎస్ అధికారి గుల్జార్ కూడా ఉన్నట్లు అధికార వర్గాల్లో చర్చ సాగుతోంది. బిల్లుల చెల్లింపుల్లో కేవీవీ సత్యనారాయణ చక్రం తిప్పినట్లు విమర్శలు ఉన్నాయి. మరో ఆర్థిక కార్యదర్శి గుల్జార్ కూడా లైన్‌లో ఉన్నట్లు సమాచారం. ఆ మేకు ఆయన కేంద్ర సర్వీసులకు వెళ్లాలని నిర్ణయించుకున్న నేపథ్యంలో ఇది వరకే ఆయనకు అవకాశం వచ్చిందని టాక్ నడుస్తోంది. ఇక రావత్ గతేడాదిలో తెలంగాణకు వెళ్లేందుకు గతేడాదే దరఖాస్తులు పెట్టుకున్నారని, దానిని పరిశీలించాలని సీఎస్ చుట్టూ తిరుగుతున్నట్లు చర్చ ఉంది. కానీ అది ఇంకా వర్క్ అవుట్ కాలేదనే టాక్ ఉంది. ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ వీజీ వెంకటరెడ్డి కూడా ఇదే బాటలో ఉన్నట్లు చర్చ సాగుతోంది. ఐపీఎస్ అధికారుల్లో కూడా ఇదే వాతావరణం ఉన్నట్లు పోలీసు వర్గాల్లో చర్చ ఉంది. సిట్ ఐజీగా, సీఐడీ ఐజీగా ఉన్న కొల్లురఘురామిరెడ్డి వంటి పలువురు ఐపీఎస్ అధికారులు కూడా డిప్యుటేషన్‌లపై వేరే ప్రాంతలకు వెళ్లే ఆలోచనల్లో ఉన్నట్లు అధికార వర్గాల్లో చర్చ సాగుతోంది. కేవీవీ సత్యనారాయణ డిప్యుటేషన్ పూర్తి అయినా తిరిగి కొనసాగేందుకు అనుమతులు తెచ్చుకున్నారు. తనను రైల్వే శాఖకు బదిలీ చేయాలని వాసుదేవరెడ్డి, తనను కూడా రిలీవ్ చేయాలని కేవీవీ సత్యనారాయణలు ఇటీవల సీఎస్ కేఎస్ జవహర్‌రెడ్డిని కలిసి కోరినట్లు అధికార వర్గాల్లో చర్చ ఉంది. వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వానికి వీరు అనుకూలంగా పని చేయడం, ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా నడుచుకోవడంతో ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయనే చర్చ కూడా అధికార వర్గాల్లో చర్చ ఉంది. 2019లో వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటి వరకు కీలక పోస్టుల్లో పని చేసిన కొందరు అధికారులు డిప్యుటేషన్‌లు, ఉన్నత చదువుల పేరుతో బయట ప్రాంతాలకు వెళ్లారనే టాక్ కూడా ఉంది.

# 30 టన్నుల మామిడి పండ్లు ఎగుమతి



జయపురం: ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్, తదితర ప్రాంతాల నుంచి వివిధ రకాల మామిడి పండ్లు కొరాపుట్ జిల్లాకు వచ్చేవి. కొరాపుట్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో రైతులు మామిడి తోటలు వేశారు. అంతగా విక్రయం కాకపోవటంతో రైతులు నష్టపోతూ వచ్చారు. రైతుల నుంచి మామిడి పండ్లు కొనుగోలు చేసి వారికి మద్దతు ధర లభించేందుకు మిషన్ శక్తి మహిళా సమితి, సివైఎస్‌డి సహకారంతో డొంగర రాణి కృషి ఉత్పాదన కంపెనీ లిమిటెడ్ ముందంజ వేశాయి. జిల్లాలో దసమంతపూర్ సమితిలో సివైఎస్‌డి సహకారంతో డొంగర రాణి కృషి ఉత్పాదన కంపెనీ లిమిటెడ్ వారు దసమంతపూర్ సమితి ప్రాంతాల్లో మామిడి ఉత్పత్తులను సేకరించి వాటిని ఛత్తీష్‌గఢ్, కటక్ తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. గత రెండు రోజుల్లో దసమంతపూర్ సమితి పటామాలిగుడ, కర్తాస్, జానిగుడ, కావుగుడ, పాట్‌ఖండ్, అడముండ ప్రాంతాల నుంచి 30 టన్నుల మామిడి పండ్లను ఛత్తీష్‌గఢ్, కటక్‌కు పంపినట్లు కంపెనీ సీఈఓ యజ్ఞదత్త మహారాణ వెల్లడించారు. జిల్లాలో జయపురం, బొరిగుమ్మ, కక్కిరిగుమ్మ తదితర ప్రాంతాల్లో ఈ ఏడాది మామిడి పంట బాగా పండిందని, రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చూస్తామని మహారాణ తెలిపారు.

# ఎట్టకేలకు మారేడుమిల్లి ఘాట్‌లో రాకపోకలు

మారేడుమిల్లి (అల్లూరి సీతారామరాజు జిల్లా) : అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి - చింతూరు ఘాట్ రోడ్డులో 24 గంటల తరువాత ఎట్టకేలకు రాకపోకలు మొదలయ్యాయి. ఆదివారం సాయంత్రం చింతూరు నుంచి మారేడుమిల్లి వైపు వెళ్తున్న ఓ భారీ వాహనం సాంకేతిక లోపంతో ఘాట్‌రోడ్డుకు అడ్డంగా నిలిచిపోయింది. దీంతో, ఘాట్ రోడ్డుకు రెండువైపులా భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. ప్రయాణికులు, వాహనదారులు, పర్యాటకులు ఇబ్బందులు పడ్డారు. ఆదివారం రాత్రి వేళ వారికి నిద్రాహారాలు కరువయ్యాయి. కొంత మంది ఆకలితో ఇబ్బంది పడ్డారు. చివరకు నెల్లిపాక నుంచి భారీ క్రేన్‌ను తీసుకొచ్చి వాహనాన్ని పక్కకు తీశారు. దీంతో సోమవారం సాయంత్రం నుంచి రాకపోకలు యధావిధిగా కొనసాగాయి.

# United Nation Chief Condemns Israeli Strike in Rafah, Says "Horror Must Stop"

New York [US] : United Nations Secretary-General Antonio Guterres condemned the Israeli strike in Rafah, saying that the attack "killed scores of innocent civilians who were only seeking shelter from this deadly conflict." He stated that "horror must stop" and added that there is no safe place in Gaza.In a post on X, Guterres stated, "I condemn Israel's actions which killed scores of innocent civilians who were only seeking shelter from this deadly conflict. There is no safe place in Gaza. This horror must stop."At least 45 people were killed and 200 others were injured after the Israeli strike hit a camp for displaced people, CNN reported, according to the government media office in Gaza. Shortly after the attack, the Israel Defence Forces (IDF) announced that two senior Hamas officials had been killed after targeting a Hamas compound. The Israeli attack followed Hamas' first rocket attack on the Israeli city of Tel Aviv in months.The United Nations High Commissioner for Human Rights, Volker Turk, voiced his horror at the further loss of civilian lives in Gaza. He stated that Israel's strikes on Sunday demonstrates there is literally no safe place. In a news release on Monday, he said, "The images from the camp are horrific and point to no apparent change in the methods and means of warfare used by Israel that have already led to so many civilian deaths.""Sunday's strike underscores once again that there is literally no safe place in Gaza," he added. Turk said, "I note that the IDF has announced a review, but what is shockingly clear is that by striking such an area, densely packed with civilians, this was an entirely predictable outcome. It is crucial that such reviews lead to accountability and changes in policy and practices."Volker Turk reiterated his call on all parties to the conflict to put in place a ceasefire, according to the statement released by UN. He said, "Israel must take immediate steps to protect civilians, and ensure they have access to essential humanitarian assistance, and release all those detained arbitrarily."The UN High Commissioner called on Hamas terrorists to unconditionally release all hostages at once. He stated that Hamas must stop the firing of rockets, which are inherently indiscriminate, in clear violation of international humanitarian law.Israel's Prime Minister Benjamin Netanyahu on Monday called the country's strike on a displacement camp in Rafah a "tragic mistake." He said that Israel is carrying out investigation into the incident, CNN reported.In his address at the Israeli Knesset on Monday, Netanyahu said, "Despite our best effort, not to harm those not involved, unfortunately a tragic mistake happened last night. We are investigating the case."At least 45 people were killed and 200 others were injured after the Israeli strike hit a camp for displaced people, CNN reported, citing the government media office in Gaza. The Israel Defence Forces (IDF) announced that two senior Hamas officials had been killed after targeting a Hamas compound.In a statement, the IDF said the strike had killed Yassin Rabia, who managed the Hamas terrorist activity in Judea and Samari



and transferred funds to terrorist targets. According to IDF, Rabia was also behind numerous attacks in which IDF soldiers were killed. Furthermore, Khaled Najjar, another senior member of Hamas, directed shooting attacks and terrorist activities in Judea and Samaria, according to the IDF.In a post on X, IDF stated, "Eliminated in the precise airstrike in northwest Rafah: Hamas Chief of Staff in Judea and Samaria and an additional senior Hamas official. Terrorist #1: Yassin Rabia Rabia managed the entirety of Hamas' terrorist activity in Judea and Samaria, transferred funds to terrorist targets and planned Hamas terrorist attacks throughout Judea and Samaria. He also carried out numerous attacks, in which IDF soldiers were killed.""Terrorist #2: Khaled Najjar. Najjar, a senior official in Hamas' Judea and Samaria Headquarters, directed shooting attacks and other terrorist activities in Judea and Samaria and transferred funds intended for Hamas' terrorist activities in Gaza. He also carried out several deadly terrorist attacks in which IDF soldiers were killed," it added.Videos posted on social media showed a large fire at the scene, with paramedics and firefighters working to manage the aftermath. The area that had been targeted included a large container used as a shelter for dozens of families, surrounded by hundreds of tents. Gaza's government office said, "The Israeli occupation army had designated these areas as safe zones, calling on citizens and displaced persons to head to these safe areas," adding that when displaced people sought refuge, they came under attack, according to a CNN report.Earlier, the Israel Defence Forces (IDF) confirmed the strike and said that it struck a "Hamas compound in Rafah in which significant Hamas terrorists were operating a short while ago."The IDF said that it was aware of reports indicating that several civilians were harmed due to the strike and fire that was ignited and added that the incident is under review.In a post on X, IDF stated, "An IDF aircraft struck a Hamas compound in Rafah in which significant Hamas terrorists were operating a short while ago. The strike was carried out against legitimate targets under international law, through the use of precise munitions and on the basis of precise intelligence that indicated Hamas' use of the area. The IDF is aware of reports indicating that as a result of the strike and fire that was ignited several civilians in the area were harmed. The incident is under review."The airstrike was reported after sirens sounded in Tel Aviv and parts of central Israel on Sunday after rockets were fired at the city, according to the Israeli health ministry, CNN reported.It marked the first time rockets were fired on the city since last January.The Israel Defence Forces (IDF) said that eight pockets were fired from the Rafah area of southern Gaza and had crossed into Israel. The IDF stated that a "number of projectiles" had been intercepted. According to CNN, Hamas has claimed responsibility for the attack. Hamas said it had targeted Tel Aviv with a "large missile barrage" in response to Israel's "massacres against civilians."

# Narad Rai Meets Amit Shah, Hints At Defection In Samajwadi Party

Amidst ongoing polling to elect members of the 18th Lok Sabha, the Opposition's INDIA bloc faced a major setback on Monday as senior Samajwadi Party leader and a prime face in Uttar Pradesh's politics, Narad Rai met Union Home Minister Amit Shah.According to the reports, Narad Rai is likely to switch sides and may divide Akhilesh Yadav's SP. Narad Rai shared a picture of his meeting with Amit Shah on the microblogging site X and lauded Prime Minister Narendra Modi's government's social policies.For the unversed, Narad Rai was close to late SP patriarch Mulayam Singh Yadav.The pictures shared by Rai also show that Suheldev Bharatiya Samaj Party (SBSP) chief and UP Minister Om Prakash Rajbhar was present during the meeting.Narad Rai's post also called Prime Minister Modi a world leader, who strengthened India's image at the global level, and called Amit Shah the real "Chanakya of Politics"."Will strengthen their resolve to strengthen the last man in the queue and their commitment towards nationalism. Jai Shree Ram," Rai's post further read.Reports suggested that everything is not okay between Akhilesh Yadav and Narad Rai as he was not happy with the party chief's attitude at the Ballia rally held last Sunday. Rai represents Bhumihar community in Uttar Pradesh and is active in politics for more than three decades. He was also minister in Akhilesh Yadav's erstwhile state government.It was also learned that Rai has been in constant touch with Om Prakash Rajbhar and that before meeting BJP top leadership, Rai had a word with his supporters and may switch sides.During



the meet with his supporters, Rai remembered Mulayam Singh Yadav and pledged to remember his 'guru-mantra" till his last breath. "Neta ji (Mulayam Singh Yadav) considered himself as the servant of the leader... He said that if it comes to the respect of your people, don't be swayed by anyone. Neta ji, I will remember your guru-mantra till the last breath and I will always fight for my people," Rai said.

# Karnataka Govt To Foot PM Modi's Rs 80 Lakh Radisson Mysuru Hotel Bill; Here's Why

The Congress government in Karnataka will pay the Rs 80 lakh hotel bill which was incurred by Prime Minister Narendra Modi's stay at the Radisson Blu Plaza hotel during his visit to Mysuru in April last year to commemorate 50 years of Project Tiger.Recently, a row erupted after news broke that the hotel where PM Modi had stayed had threatened legal action to recover its dues, over a year after the bill, which runs up to Rs 80 lakh, remained unpaid.In a statement on Monday, Karnataka Forest Minister Eshwar Khandre said the state government will foot the bill of Modi's stay and said efforts are being made to resolve the matter in an amicable manner."The state government's forest department had



written to them (authority). They informed that the hotel bill (Rs 80 lakh) should be reimbursed by the state government and we have decided to reimburse. So, there is no issue," he added.As per the statement, Khandre said it a state government tradition to host dignitaries like the Prime Minister and the President when they come. But due to Assembly elections in Karnataka in April last year, the state government was not involved in planning of the programme (Project Tiger) since Model Code of Conduct (MCC) was in force.Talking to reporters, the Karnataka Minister said that PM Modi had visited Myrusu-Bandipur on the eve of commemoration of 50 years of Project Tiger, but the state government was not involved in the event as MCC was in force. Hence, it was purely a Central government programme."Initially, they had planned to spend around Rs 3 crore but the expenditure incurred was around 6.33 crore. So, balance 3.3 crore has to come from the National Tiger Conservation Authority," he said.

# Move over Quad, the Squad is here: A challenge for India

Something unusual seems to be happening in India-United States relations. Whether it is a mild tiff or a more severe rift is yet to unravel.Several reasons seem to converge, leading to disarrays in the ties. Three of them stand out.First, the plot to assassinate a US-Canadian citizen and alleged Khalistani separatist, Gurpatwant Singh Pannun, in New York in which, according to American officials, Indian intelligence authorities were involved.Second, New Delhi's perceived alliance with Russia against the background of the Ukraine war and its purchase of Russian defence systems and oil despite US sanctions.Third, India's continuing association with America's bête noir, Iran, with which New Delhi recently signed a long-term agreement to run its Chabahar port.

**The Nijjar controversy**

Even before the Pannun murder plot unravelled, America, a member of the "Five Eyes" consisting of Australia, New Zealand, Britain and Canada, reportedly passed on to the latter intelligence on the murder last year of another alleged Khalistani separatist, Hardeep Singh Nijjar, in British Columbia, Canada.Prime Minister Justin Trudeau accused the Indian government of being complicit in the assassination, which subsequently led to a serious diplomatic spat and inflicted considerable damage to the ties between the two major democracies.Four of the accused in the Nijjar killing, all Indian nationals, have been arrested and are under Canadian police custody currently. It now seems that the Pannun murder plot will be New Delhi's albatross, which Washington will happily exploit to hold India hostage to US pressure whenever needed.Meanwhile, India and Russia have had a close relationship going back decades. New Delhi has emerged as one of the top buyers of Russian oil since Western nations imposed sanctions and halted purchases in response to the Ukraine war.

**Treaty with Russia**

Besides securing the S-400 missile systems to Washington's chagrin, India is working on an investment treaty with Russia. It is progressing with a free trade agreement with the Moscow-led Eurasian Economic Union. The two countries are also holding talks on jointly producing military equipment.“For long, we have looked at Russia from a political or security perspective,” External Affairs Minister S. Jaishankar said at an industry conference recently. “As that country turns eastwards, fresh economic opportunities are presenting themselves," he added. Trade between India and Russia stood at $65.7 billion in the financial year ending March 2024, a 33 percent jump over the previous year.As for Iran, noting the new 10-year agreement between New Delhi and Tehran over the development of the Chabahar port, the US State Department said all entities considering business deals with Iran "need to be aware of the potential risk they are opening themselves up to and the potential risk of sanctions."

**China-centric Quad**

While some US Congressmen were openly rejoicing at the crash that killed Iranian President Ebrahim Raisi, Prime Minister Narendra Modi was among the first foreign leaders to respond, expressing shock and sorrow and acknowledging the Iranian leader's significant contributions to enhancing the bilateral relationship between the two countries. India also announced a day of national mourning to mark the tragedy.A major victim of the souring relationship seems to be the much-celebrated Quadrilateral Security Dialogue, known as Quad, the grouping of Japan, the US, Australia, and India—earlier touted as a bulwark against a rising China, especially given Beijing's assertive approach in the South-China Sea.It has been over a year since the Quad leaders met last for a summit. With Joe Biden declining New Delhi's invitation to be the chief guest at India's Republic Day in January, a planned Quad summit along the sidelines of the celebration had to be deferred. Another attempt to hold a summit before the beginning of the national elections on 19 April also fell apart for various reasons. No new dates have been set yet.

**Entry of ‘Squad’**

Meanwhile, according to analysts, an emerging quadrilateral group replacing India with the Philippines, known as the 'Squad', has become the core of Washington's foreign security policy in the Indo-Pacific. Until recently, the US saw India as an increasingly indispensable nation in the global competition with China, so much so that Washington renamed "Asia-Pacific" "Indo-Pacific" a few years ago.In early May, US Defence Secretary Lloyd Austin held a series of meetings in Hawaii with his Squad counterparts to set an "ambitious course" for peace, stability and deterrence in the Indo-Pacific. In April, the four countries conducted joint maritime drills within the Philippines' exclusive economic zone as tensions mount between Manila and Beijing over territorial claims in the South China Sea.Focusing on peace, stability, and deterrence in the Indo-Pacific, the Squad aims to enhance interoperability, conduct joint patrols, and strengthen intelligence and maritime security cooperation. The Philippines’ pivot towards the West, particularly under the leadership of President Ferdinand Marcos Jr., has played a significant role in driving the institutionalization of this new alliance."In militarized crises and conflict with China, the minilaterals like AUKUS (Australia, United Kingdom and US) and the 'Squad', and most importantly the US-Japan alliance will prove to be far more important than Quad", says Ashley Tellis, a Senior Fellow at the Carnegie Endowment for International Peace.

**India’s regional heft**

As the US leads the new Indo-Pacific alliance to contain China's ambitions, Beijing and Moscow are finding stren gth in each other. In mid-May, President Vladimir Putin and Chinese leader Xi Jinping met in Beijing and pledged a new era of partnership.It was Putin's first trip abroad since being inaugurated for a fifth term in March this year. Both



leaders signed a joint statement expressing opposition to the US on several issues, including Taiwan, Ukraine, and North Korea, and displaying a growing convergence in values and political priorities. They sought to show support for each other and present a united front to the rest of the world.The Indo-US fallout is happening when India's regional heft is diminishing, with neighbours Maldives, Sri Lanka, and Bangladesh increasingly moving towards arch-rival China's orbit. While the Quad may not be dead yet, its future remains uncertain amidst evolving geopolitical dynamics and shifting alliances in the Indo-Pacific.As countries navigate these complexities, diplomatic engagements and strategic partnerships will continue to shape the region’s security architecture in the future. Whether India can maintain its stra tegic autonomy while at the same time playing a major role in shaping the future of the Indo-Pacific is anybody's guess.

# If you had asked sweetly, voters would have given you one seat

Aam Aadmi Party (AAP) leaders Arvind Kejriwal and Bhagwant Mann, the chief ministers of Delhi and Punjab respectively, are vigorously campaigning across all constituencies in the latter state to secure the 13 Lok Sabha seats that go to the polls on June 1. They are conducting road shows and public meetings, drawing substantial crowds. Posters depicting Kejriwal behind bars have been placed throughout the constituencies, emphasising the actions taken against him by theCentral government. These events are intended to rally support against the BJP, which they accuse of withholding funds for Punjab and harassing protesting farmers. Both leaders deliver speeches from SUVs, urging voters to stand against the saffron party.Kejriwal has carried out road shows in Bathinda and Hoshiarpur and attended public meetings in Amritsar and Firozpur. Meanwhile, Mann has been a part of similar events in nearly all constituencies, including Faridkot, Bathinda, Patiala, Amritsar, Sangrur, Jalandhar, Ludhiana and other areas. Their efforts aim to galvanise support and secure victories in theupcoming election.AAP National Convenor Arvind Kejriwal and Punjab Chief Minister Bhagwant Mann at the press conference on Monday Road show During a road show in Bathinda, Kejriwal addressed the crowd from his SUV, saying, “Two years, before you brought the AAP to the Punjab Assembly where out of the 117 seats, around 92 were won by us. “We have given free electricity to Delhi and Punjab and opened mohalla clinicsthat provide free treatment. In the past two years, we have provided 50,000 jobs to youngsters. The state government seen by the Punjab public in the past two years is unlike anything that had come before. Give us 13 seats, and we will get all the work done by the Central government. When farmers went to Delhi to protest two years ago they were stopped by putting nails on the road. Is Delhi owned by their father? Delhi belongs to everyone. Press the button this time to get rid of [Prime Minister Narendra] Modi. Your 8,500-crore population [of Punjab] are being hindered by the Central government.



Funds that were for building roads and mohalla clinic are being blocked by the Modi government, which is dictatorial. If you give us 13 seats, we will get into their houses and get back your money,” said Kejriwal. Press conference On Monday, Kejriwal and Mann held a press conference to speak out against Union Home Minister Amit Shah, who visited Ludhiana to campaign on Sunday. Mann said, “Instead of asking for votes, Shah threatened Punjabis in Punjab. He said that after June 4, the Bhagwant Mann government would splinter and he will not be the CM. This is a general election, so why he is threatening the elected state government? First of all, they are buying MLAs and putting them behind bars. Punjabis have made huge sacrifices for the country and here he is threatening them. If you ask us to do anything with love, we are ready to comply. But if you threaten a Punjabi, the results will be far from expected.Farmers who had been protesting had sat for more than a year and later they had to apologise. We have 92 seats and the man who is talking about breaking the government has only three seats in the Assembly. Now, they will not even get three seats. We won the Assembly poll by a huge margin so how can you break us? BJP will score zero this time in Punjab. They had put Kejriwal in jail and broke the Shiv Sena and NCP in Maharashtra. Since yesterday, I’ve been getting calls asking how can Amit Shah say he will destroy the state government. Will you bring governor’s rule? What will you do?” The Punjab CM added, “Earlier he [Modi] called himself a chowkidar and now he says he’s God.”At the press conference, Kejriwal also slammed Shah, saying, “No other home minister has made such comments and indulged in such gundagardi after going to a state. He openly made threats and challenged Punjabis and Punjab. The citizens of the state are infuriated by Shah’s speech.” He added, “The people want to ask Amit Shah how he will destroy the state government and what are your plans to destroy the party, which has 92 MLAs. Will you send the ED and CBI to threaten Punjabi citizens or will you buy the Punjab people?What price do you put on Punjabi citizens? How much money do you have? Will governor’s rule emerge in Punjab? Tell us all what is the plan. Will you [voters] accept this type of gundagardi? Punjabis have a big heart. If you had asked sweetly, they would have given you one seat. But if such threats are made and the going will be difficult for you, Amit Shah,” added Kejriwal.He added that the BJP’s only aim was to stop Punjab’s citizens from getting free electricity. “The same threats were made against me in Delhi. If you want to continue getting free electricity, give 13 seats to AAP. What the BJP will do in future can’t be imagined. Give us 13 seats so that we can fight for your rights. Modi and Shah detest the people of Punjab. Around 700 farmers lost their lives because of them during the protest last year,” Kejriwal said.The Delhi chief minister said, “Soon after our party came to power in Punjab, they blocked funds amounting to almost Rs 9,000 crore. I say to Amit Shah: first form the government on June 4 and later decided about destroying the state. People will vote and show them their face in the election.” Kejriwal added that the video of Shah’s speech had already gone viral and Punjab citizens were angry.Kejriwal said if was wrong to resort to threats and abuse to gain votes. “They should seek votes based on the work they have done instead. In two years, we are showcasing our work. But in the past 10 years, they don’t have anything to say about their work. In the past 50 years, people have not seen such a prime minister and home minister,” added Kejriwal.

Dolby ATMOS

రాయల్ సినిమా

రాయల్ స్పోర్ట్స్

# రాధికా అని పిలిస్తే ఆ రేంజ్ లో ఫీలవుతుందా?

డీజేటిల్లు' తో నేహాశెట్టి ఒక్కసారిగా ఏ రేంజ్ లో పాపులర్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. రాధిక పాత్రతో తెలుగు రాష్ట్రాల యువత గుండెల్లో కలల రాణిగా మారిపోయింది. ఒక్క పాత్ర ఆమె స్థాయినే మార్చేసింది. అప్పటివరకూ ఎన్నో ప్రయోగాలు చేసింది కానీ ఏ సినిమా తీసుకురాని గుర్తింపు రాధిక అక్క పాత్ర తీసుకొచ్చింది. ఆమె అసలు పేరు కన్నా రాధిక పేరుతోనే ఎక్కువగా గుర్తుపుడుతున్నారు. అంత బలంగా ఆ రోల్ జనాల్లోకి వెళ్లిపోయింది.'టిల్లు స్క్వేర్' లో సైతం క్లైమాక్స్ లో కనిపించిందంటే? ఆ పాత్రకున్న డిమాండ్ తోనే సాధ్యమైంది. ఇంకా డీజేటిల్లు నుంచి ఆరేడు సినిమాలైనా రావడానికి అవకాశం ఉంది. వాటన్నింటిలోనూ నేహాశెట్టి రోల్ ని ఎక్కడో ఓచోట తప్పకుండా చూపిస్తాడు సిద్దుబాబు అన్నది అభిమానుల నమ్మకం. నేహా శెట్టి బయట ఎక్కడా కనిపించినా రాధిక..రాధిక అక్క అనే పిలుస్తున్నారుట. మరి అలా పిలుస్తుంటే ఎలా ఉంది? పాజిటివ్ గా తీసుకుంటున్నారా? మరేదైనా ఫీలింగ్ ఉందా? అంటే నేహాశెట్టి ఎంతో ఉత్సాహంగా స్పందించింది.'షారుక్ ఖాన్ ని అభిమానులు బాద్ షా అని పిలిస్తే ఎంత ఆనందంగా ఉంటుందో..నన్ను రాధిక అని పిలిస్తే అదే అనభూతి కలుగుతుందని' తెలిపింది. ఇంకా చెప్పాలంటే షారుక్ ఖాన్ కంటే ఎక్కువగా ఆనందపడతానని చెప్పుకొచ్చింది. అలాంటి పాత్రలు చాలా అరుదుగా వస్తాయని..అందులో నటించడం తన అదృష్టంగా చెప్పుకొచ్చింది. ఆ సినిమా తర్వాత నేహాశెట్టి టాలీవుడ్ లో బిజీ హీరోయిన్ గా మారిపోయింది. ఈ సినిమా విజయం తర్వాత నాలుగు సినిమాలు చేసింది. అందులో ఒకటి రిలీజ్ కావాల్సి ఉంది. డీజేటిల్లు కు ముందు మూడు సినిమాలు చేసింది. వాటిలో ఏవీ సక్సెస్ కాలేదు. కానీ రాధిక ఇంపాక్ట్ తో మాత్రం ఎన్నో కొత్త అవకాకాశాలు అందుకుంటోంది. నిర్మాతలకు అందుబాటులోనూ ఉంటుంది. యంగ్ హీరోలకు పర్ఫెక్ట్ ఛాయిస్ గానూ కనిపిస్తుంది. అదీ నేడు మార్కెట్ లో అక్క రేంజ్.

# కళ్యాణ్ రామ్ మరో హై వోల్టేజ్ కాన్సెప్ట్




నందమూరి కళ్యాణ్ రామ్.. సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా డిఫరెంట్ కాన్సెప్టులతో సరికొత్తగా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంటాడు. బింబిసార సినిమాతో కెరీర్ లో బిగ్గెస్ట్ సక్సెస్ అందుకున్న విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు మరో విభిన్నమైన కథతో ఆకట్టుకునేందుకు సిద్ధమవుతున్నాడు. తన 21వ చిత్రం కోసం ఆసక్తికరమైన గ్లింప్స్ విడుదల చేయడం జరిగింది.నేడు నందమూరి తారకరామారావు గారి జయంతి సందర్భంగా ఈ స్పెషల్ సర్ ప్రైజ్ ను రివీల్ చేశారు. "ది ఫిస్ట్ ఆఫ్ ఫ్లేం" అని పేరొందిన ఈ గ్లింప్స్, కళ్యాణ్ రామ్ పాత్ర శక్తివంతమైన దృశ్యాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్ మరియు ఎన్.టి.ఆర్ ఆర్ట్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.ఈ చిత్రంలో సీనియర్ నటి విజయశాంతి కీలక పాత్ర పోషిస్తున్నారు. "సరిలేరు నీకెవ్వరు" చిత్రం తరువాత ఆమె ఈ సినిమాలో నటించడం విశేషం. ఆమె పాత్ర, కర్తవ్యం క్యారెక్టర్ తరహాలో శక్తివంతమైనదిగా ఉండబోతోందని సమాచారం. అలాగే సోహెల్ ఖాన్, సాయీ మంజ్రేకర్, శ్రీకాంత్ ముఖ్య పాత్రల్లో కనిపించబోతున్నారు.హైదరాబాద్‌లో ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రానికి సంబంధించిన టెక్నీషియన్స్ టీం కూడా అద్భుతంగా ఉంది. కెమెరామేన్ రామ్ ప్రసాద్, సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్ టీజర్‌లోనే తమ ప్రతిభను ప్రదర్శించారు. ఎడిటర్ తమ్మిరాజు, స్క్రీన్‌ప్లే రచయిత శ్రీకాంత్ విస్సా వంటి వారు ఈ చిత్ర నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.కళ్యాణ్ రామ్ లుక్ ఈ చిత్రంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అతని మార్క్ కి తగ్గట్టుగా మరోసారి క్యారెక్టర్ ఉండనున్నట్లు చెబుతున్నారు. గ్లింప్స్ లో చూపించిన విధంగా, కళ్యాణ్ రామ్ పాత్ర దృఢంగా ఉండబోతోంది. ఈ సినిమా ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచుతుందని మేకర్స్ చెబుతున్నారు.నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా విడుదల చేసిన ఈ గ్లింప్స్, అభిమానులకు పండగలా మారింది. చిత్ర నిర్మాతలు అశోక్ వర్ధన్ ముప్పా మరియు సునీల్ బాలుసు ఈ సినిమాను అత్యున్నత స్థాయి నిర్మాణ విలువలతో రూపొందిస్తున్నారు. ముప్పా వెంకయ్య చౌదరి ఈ చిత్రాన్ని ప్రెజెంట్ చేస్తున్నారు. ఈ చిత్రంలో ఇంకా ఎన్నో విషయాలు రాబోయే రోజుల్లో వెల్లడి కానున్నాయి. బిగ్ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ సినిమా విడుదల డేట్ పై త్వరలోనే క్లారిటీ ఇవ్వనున్నారు.

# పుష్ప విలన్ ఫహద్‌కి అరుదైన వ్యాధి



మలయాళ నటుడు ఫహద్ ఫాసిల్ ప్రతిసారీ అద్భుతమైన నటనతో చర్చల్లో నిలుస్తున్నాడు. ఇంతకుముందు పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ పుష్పలో భన్వర్ సింగ్ షెకావత్ పాత్రలో అద్భుత నటనతో ఆకట్టుకున్నాడు. అంతకుముందు అతడు చాలా మైండ్ బ్లోవింగ్ పెర్ఫామెన్సెస్ తో రక్తి కట్టించాడు. తన బ్లాక్ బస్టర్ మలయాళ గ్యాంగ్‌స్టర్ చిత్రం ఆవేశం ఇటీవల విడుదలైనప్పటి నుండి పరిశ్రమలో చర్చనీయాంశంగా మారాడు. ఈ సినిమా దేశీయంగా అద్భుతమైన విజయాన్ని సాధించడమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకుంది. జీతూ మాధవన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం 2024లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. అయితే తన వృత్తిపరమైన విజయాలను మించి, ఫహద్ తన ఆరోగ్య పరిస్థితిపై బహిరంగంగా వ్యాఖ్యానించడం ద్వారా వార్తల్లో వ్యక్తి అయ్యాడు. అతడు అటెన్షన్ డెఫిసిట్ హైపర్యాక్టివిటీ డిజార్డర్ తో బాధపడుతున్నాడని వెల్లడించారు. ఈ వ్యాధి భారిన పడిన వారికి హైపర్ యాక్టివ్, హైపర్ ఫోకస్, ఏకాగ్రత కుదరకపోవడం వంటి సమస్యలు ఉంటాయని తెలుస్తోంది.ఇటీవలి ఒక ఈవెంట్‌లో జరిగిన ఇంటరాక్షన్‌లో ఫహద్ తాను అరుదైన రుగ్మతతో బాధపడుతున్నట్లు వెల్లడించాడు. ఈ కార్యక్రమంలో ఫహద్ ఇలాంటి విషయాలను ఇతర సెలబ్రిటీలు బయటకు చెప్పాలని అన్నాడు. ఫహద్ ఫాసిల్ ధైర్యంగా తన వ్యక్తిగత పరిస్థితుల గురించి వెల్లడించాడు.ఫహద్ నజ్రియా నజీమ్‌ను వివాహం చేసుకున్న తర్వాత కలిసి నిర్మాణ సంస్థను స్థాపించి ఉన్నత స్థాయి చిత్రాలను నిర్మించడం ద్వారా మలయాళ పరిశ్రమలో గొప్ప ప్రభావాన్ని చూపాడు. ట్రాన్స్, మాలిక్, విక్రమ్, జోజి వంటి చిత్రాలలో ఫహద్ నటనకు గొప్ప పేరొచ్చింది. 2024-25లో తదుపరి ప్రాజెక్టలలో పుష్ప 2: ది రూల్, మారేసన్, డోంట్ ట్రబుల్ ది ట్రబుల్, తేవర్ మగన్ 2, ఆక్సిడెన్, పురాణనూరు ఉన్నాయి.

# స్పై భామ సీనియర్లనూ వదలడం లేదే!



నిఖిల్ హీరోగా నటించిన 'స్పై 'తో పరిచయమైన ఐశ్వర్యమీనన్ సుపరిచితమే. అమ్మడు తొలి సినిమాతోనే మంచి పెర్ఫార్మర్ గా గుర్తింపు దక్కించుకుంది. కానీ రెండవ ఛాన్స్ అందుకోవడానికి చాలా సమయం పట్టింది. ప్రస్తుతం అమ్మడు 'భజే వాయువేగం' అనే సినిమాలో నటిస్తోంది. ఇందులో సొగసరి కార్తికేయకు జోడీగా నటిస్తోంది. వాస్తవానికి అమ్మడికి ఇదే తొలి సినిమా అవ్వాలి. స్పై కంటే ముందు ఈ సినిమాకే సైన్ చేసింది. కానీ ప్రాజెక్ట్ డిలే అవ్వడం స్పై పట్టాలెక్కడం వేగంగా జరగడంతో అదే డెబ్యూ అయింది.'భజే వాయు వేగం'తో మెప్పించడానికి రెడీగా ఉంది. అలాగే తమిళ లోనూ కొంత మంది యంగ్ హీరోలతో సినిమాలు చేస్తుంది. ఇలా అమ్మడు తన 29 ఏళ్ల వయసుకు తగ్గ పాత్రలు చేసుకుంటూ వెళ్తోంది? అనుకుంటే మాత్రం పొరబడినట్లే...? ఎందుకంటే యంగ్ హీరోలతోనే కాదు సీనియర్ హీరోలతోనూ అమ్మడు రొమాన్స్ సై అంటూ దూసుకుపోతుంది. ఈ నిర్ణయం రీసెంట్ గా తీసుకున్నదట. మలయాళం స్టార్ మమ్ముట్టితోనూ ఓ సినిమా చేస్తుందిట.ఇద్దరి వయసు వ్యత్యాసం భారీగా ఉన్నా అన్నిరకాల పాత్రలతో పాటు..సీనియర్లతో నటిస్తే అదో ప్రత్యేకమైన గౌరవంగానూ ఉంటుందని యస్ చెప్పిందిట. అలాగే తమిళ్ లోనూ కొంత మంది సీనియర్ హీరోలతో పని చేస్తుందని సమాచారం. అయితే ఇతర భాషల మాదిరి టాలీవుడ్ లో సీనియర్లతో అవకాశాలు అంత ఈజీ కాదు. ఇక్కడ సక్సెస్ ఉంటేనే సీనియర్ హీరోలకు ప్రమోట్ అవుతారు. కానీ ఐశ్వర్య ఇంకా ఇక్కడ ప్రూవ్ చేసుకోలేదు.'భజే వాయువేగం'తో సక్సెస్ అందుకుని అటుపై మరో రెండు..మూడు విజయాలు అందుకుంటేనే టాలీవుడ్ సీనియర్లకు ప్రమోట్ అవ్వడానికి అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఐశ్వర్య కాన్సంట్రేషన్ అంతా తెలుగు సినిమాలపైనే ఉన్నట్లు తెలుస్తోంది. ఇతర భాషల్లో అవకాశాలు వచ్చినా సెలక్టివ్ గా వెళ్తోంది. కంగారు పడి సైన్ చేయడం కన్నా ఆచితూచి అడుగులు వేసే క్రమంలో కొన్ని అవకాశాలు వదులుకున్నట్లు ఈ సందర్భంగా గుర్తు చేసుకుంది.

# యానిమాల్ పాపతో అలాంటి రీమేకా?



బాలీవుడ్ లో కొందరు దర్శక నిర్మాతలు తరచుగా సౌత్ కథలను రీమేక్ చేసి చేతులు కాల్చుకుంటూ ఉంటారు. ఎక్కువ భాగం రీమేక్ లు కమర్షియల్ గా సక్సెస్ అయినప్పటికీ అదంతా ఒకప్పటి మాట. ఇప్పుడు నార్త్ ఆడియెన్స్ సౌత్ సినిమాలను ఎగబడి చూస్తున్నారు. ఒకప్పుడు 'రెడి', 'విక్రమార్కుడు', 'పోకిరి', 'ఒక్కడు', 'మర్యాద రామన్న', 'ఖైదీ', 'అల వైకుంఠపురములో', 'డ్రైవింగ్ లైసెన్స్', 'స్టాలిన్', 'రమణ' వంటి ఎన్నో చిత్రాలు బాలీవుడ్‌లో రీమేక్ అయినప్పటికీ, అవి ఆశించిన స్థాయిలో విజయవంతం కాలేదు.ఈ జాబితాలో మరాఠీ బ్లాక్‌బస్టర్ 'సైరాట్' యొక్క హిందీ రీమేక్ 'ధడక్' కూడా చేరింది. జాన్వీ కపూర్ నటించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు సాధించినప్పటికీ, 'సైరాట్' యొక్క అసలు మేజిక్‌ను అందుకోలేకపోయింది. ఇక ఇప్పుడు, కరణ్ జోహార్ 'ధడక్ 2' ని నిర్మించడానికి సిద్ధమవుతున్నారని తెలుస్తోంది. ఇందులో సిద్ధాంత్ చతుర్వేది – 'యానిమల్' ఫేమ్ త్రిప్తి దిమ్రి ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు.ఈ చిత్రం పా రంజిత్ నిర్మించిన మరి సెల్వరాజ్ యొక్క 'పరియేరం పెరుమాళ్' ఆధారంగా రూపొందించనున్నారు. 2018లో విడుదలైన 'పరియేరం పెరుమాళ్' తమిళనాడులోని గ్రామీణ ప్రాంతాల్లో కులవివక్షను తేటతెల్లం చేసింది. పల్లర్ కులానికి చెందిన హీరో ఎదుర్కొన్న వివక్షను కళ్లకు కట్టినట్లు చూపించింది. ఈ చిత్రం కంటెంట్ బోల్డ్ అప్రోచ్ కారణంగా విమర్శకుల ప్రశంసలు పొందింది.సామాజిక సమస్యలను తీర్చిదిద్దిన తీరు ప్రశంసలు పొందడంతో పాటు వివాదాలు కూడా సృష్టించింది. ఈ చిత్రానికి సంబంధించిన సౌండ్‌ట్రాక్ కూడా ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. 'పరియేరం పెరుమాళ్' వంటి సినిమాలను రీమేక్ చేయడం అంటే చాలా పెద్ద బాధ్యత. సామాజిక అంశాలను అర్థం చేసుకుని, వాటిని న్యాయంగా ప్రదర్శించగలిగితేనే ఈ చిత్రం విజయవంతం అవుతుంది.కానీ బాలీవుడ్ లో చాలా వరకు మార్పులు చేర్పులు చేసే విధానం కమర్షియల్ హంగులకు దగ్గరగా ఉంటాయి. త్రిప్తి దిమ్రీ ని హీరోయిన్ గా తీసుకుంటున్నారు అంటే కచ్చితంగా గ్లామర్ డోస్ గట్టిగానే ఉండవచ్చు. అలా లేకున్నా ఉన్నది ఉన్నట్లు తీయడం బాలీవుడ్ వారికి ఏమాత్రం నచ్చదు. మరి మార్పులు చేయగలిగితే బాలీవుడ్ ఈ సారి విజయం సాధిస్తుందో లేదో వేచి చూడాలి.త్రిప్తి దిమ్రి మరియు సిద్ధాంత్ చతుర్వేది వంటి యంగ్ టాలెంట్స్ ఈ సినిమాలో నటిస్తుండటం మంచి విశేషం. అయితే, కేవలం నటుల ప్రతిభతోనే కాకుండా, కథను న్యాయంగా అల్లడం, సామాజిక అంశాలను బాగా ప్రదర్శించడం ఈ చిత్ర విజయానికి కీలకం. మరి 'ధడక్ 2' లో ఈసారి బాలీవుడ్ సామాజిక అంశాలను ఏ విధంగా ప్రదర్శిస్తారో చూడాలి.

# నాణ్యత లేని అపార్ట్‌మెంట్.. రియల్ ఎస్టేట్ సంస్థలకు యువరాజ్ సింగ్ నోటీసులు

దిల్లీ: భారత మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ దిల్లీకి చెందిన మూడు రియల్ ఎస్టేట్ సంస్థలకు వేర్వేరుగా రెండు లీగల్ నోటీసులు పంపారు.దిల్లీలో తనకు నిర్ణీత గడువులోగా అపార్ట్‌మెంట్‌ను అప్పగించలేదని రెండు సంస్థలకు, ఓ నిర్మాణ ప్రాజెక్టుల ప్రచారంలో తన గోప్యతా హక్కులను ఉల్లంఘించారని ఒక సంస్థకు వేర్వేరుగా నోటీసులు పంపారు. 2020లో దిల్లీలో రెండు రియల్ ఎస్టేట్ సంస్థలకు చెందిన ఒక హౌసింగ్ ప్రాజెక్ట్‌లో యువరాజ్ సింగ్ ఒక అపార్ట్‌మెంట్‌ను బుక్ చేసుకున్నారు. అయితే.. నిర్మాణాన్ని నిర్ణీత గడువు లోపు పూర్తి చేయడంలో, అప్పగించడంలో ఆలస్యం జరిగింది. పైగా అందుకు సహేతుకమైన కారణాలూ ఆ సంస్థలు వెల్లడించలేదని ఆయన నోటీసుల్లో పేర్కొన్నారు. అంతేకాకుండా నాసిరకం పనులతో చేపట్టిన అపార్ట్‌మెంట్‌ను అప్పగించారని యూవీ ఆరోపించారు. ఈ క్రమంలోనే నాణ్యతా ప్రమాణాలతో కూడిన అపార్ట్‌మెంట్‌ను అందించాలని డిమాండ్ చేస్తూ సదరు సంస్థలకు లీగల్ నోటీసులు పంపారు.అలాగే, ఓ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు ప్రచారం కోసం తనతో రూపొందించిన ప్రకటన విషయంలో నిబంధనలు ఉల్లంఘించిందని ఆరోపించారు. ఇది తన గోప్యతా హక్కుకు భంగంకలిగించడమేనంటూ.. ఆ రియల్ ఎస్టేట్ సంస్థకు నోటీసులు పంపారు. సదరు సంస్థతో ప్రచారానికి సంబంధించిన ఒప్పందం 2023 నవంబర్‌లోనే ముగిసినప్పటికీ ఇంకా తన పేరును, ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో వాడుకోవడంపై అభ్యంతరం తెలిపారు. ఇవి ప్రముఖుల బ్రాండ్ విలువను దుర్వినియోగం చేయడంతో పాటు వ్యక్తిగత హక్కులు, కాపీ రైట్ హక్కుల ఉల్లంఘన కిందకు వస్తాయని నోటీసులో పేర్కొన్నారు.

# గంభీర్ - శ్రేయస్ మాత్రమే కాదు.. కేకేఆర్ సక్సెస్‌లో అతడిదీ కీలక పాత్రే!



ఓ వైపు తన వయసు క్రికెటర్లు అంతర్జాతీయంగా అద్భుత ఆటతీరును ప్రదర్శిస్తూ దూసుకెళ్తుంటే.. అతడు మాత్రం కోచ్ అవతారం ఎత్తాడు. కుర్రాళ్లకు తర్ఫీదు ఇవ్వడంలోనే అసలైన ఆనందం పొందుతున్నాడు.తాజాగా కోల్‌కతా మూడోసారి ఛాంపియన్‌గా నిలవడంలో ఆ జట్టు సహాయక కోచ్ అభిషేక్ నాయర్‌దీ కీలక పాత్రే.ఐపీఎల్ 2024 సీజన్ ఫైనల్‌లో హైదరాబాద్‌ను చిత్తు చేసి కోల్‌కతా ఛాంపియన్‌గా నిలిచింది. పదేళ్ల తర్వాత కప్‌ను సగర్వంగా ఎత్తుకుంది. ఈ సక్సెస్ వెనుక మెంటార్ గౌతమ్ గంభీర్ కీలక పాత్ర పోషించాడని సర్వత్రా ప్రశంసలు దక్కాయి. జట్టులో జోష్ తెచ్చి సరైన నిర్ణయాలు తీసుకున్నాడని అభినందించారు. ఇక కెప్టెన్ శ్రేయస్ మైదానంలో ఆ ప్రణాళికలను సరిగ్గా అమలు చేసి ఫలితం రాబట్టాడు. దేశవాళీలోనే అత్యుత్తమ కోచ్ చంద్రకాంత్ పండిత్ జట్టుతోపాటు ఉండనే ఉన్నాడు. కానీ, వీరితో సమానంగా ఈ ప్రశంసలకు అర్హుడైన వ్యక్తి అభిషేక్ నాయర్. ఎంతో మంది యువ క్రికెటర్లను తీర్చిదిద్దిన నాయర్ కోల్‌కతాకు సహాయక కోచ్‌గా ఉన్నాడు. సునీల్ నరైన్, ఆండ్రి రస్సెల్, వెంకటేశ్ నాయర్ తదితరులు తమ విజయం వెనుక నాయర్ ఉన్నాడని చెప్పారంటే అతడి సత్తా ఏంటో అర్థమవుతుంది.

**కుర్రాళ్ల వెనుక..**

కేకేఆర్ అకాడమీలో ప్రధాన కోచ్‌తోపాటు మెంటార్‌గా అభిషేక్ నాయర్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. భారత స్టార్ క్రికెటర్లతోనూ సత్సంబంధాలు కలిగిన నాయర్ యువకుల్లోని సత్తాను బయటకు తేవడంలో సిద్ధహస్తుడు. అందుకు ఉదాహరణ వెంకటేశ్ అయ్యర్. ఈ సీజన్ ప్రారంభానికి ముందు కోల్‌కతా అయ్యర్‌ను రిటైన్ చేసుకోవడంలో అభిషేక్ కీలక పాత్ర పోషించాడు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్న అతడు.. ప్లేఆఫ్స్‌లో సూపర్ ఇన్నింగ్స్‌లతో ఆకట్టుకున్నాడు. కొత్త కుర్రాడు అంగ్క్రిష్ రఘువంశీలోని టాలెంట్‌ను గుర్తించి ఛాన్స్ ఇప్పించాడు. కీలక సమయంలో హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ సందర్భంగా అతడి తండ్రి "మీరు ముందు ఒక మాట అన్నారు. రఘువంశీని తొలుత వ్యక్తిగా తీర్చిదిద్దుతా. ఆ తర్వాతే క్రికెటర్‌గా మారుస్తా. ఇదే సరైన ప్రణాళికగా కనిపిస్తోంది" అని తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశాడు.

**ఎవరీ అభిషేక్ నాయర్?**

భారత జట్టు తరఫున అభిషేక్ కేవలం మూడు వన్డేలను మాత్రమే ఆడాడు. ఒక్కసారి మాత్రమే బ్యాటింగ్‌కు దిగాడు. ఒక్క పరుగూ చేయకుండా నాటౌట్‌గా నిలిచాడు. 60 ఐపీఎల్ మ్యాచుల్లోనూ పాల్గొన్నాడు. 672 పరుగులు చేశాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 5,749 పరుగులు, 173 వికెట్లు తీశాడు. లిస్ట్ %ూ%లో 99 మ్యాచులు ఆడిన అతడు 2,145 రన్స్, 79 వికెట్లు తీసి అద్భుత ప్రదర్శన చేశాడు. 40 ఏళ్ల హైదరాబాదీ అయిన నాయర్ అంతర్జాతీయ క్రికెట్ అనుభవం పెద్దగా లేకపోయినా.. కోచింగ్ ఇవ్వడంలో మాత్రం దిట్టగా మారాడు. 2018 నుంచి కోల్‌కతా టీమ్‌కు అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు.

**ఆత్మవిశ్వాసం కల్పించడంలో..**

కేవలం కోచింగ్‌పైనే కాకుండా ఆత్మవిశ్వాసం లోపించిన క్రికెటర్లలోనూ స్ఫూర్తి నింపే 'మార్గదర్శకుడు' నాయర్. ఐపీఎల్ నుంచి వీడ్కోలు పలికిన దినేశ్ కార్తిక్ తన కెరీర్‌లో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొన్నాడు. ఆ సమయంలో డీకేలో నమ్మకం కలిగించిన వారిలో అభిషేక్ నాయర్ కీలక పాత్ర పోషించాడని కార్తిక్ భార్య దీపికా పల్లికల్ తెలిపింది. అతడి మాటల్లోని ధైర్యం క్రికెటర్లను ముందుకు తీసుకెళ్తుందనడంలో సందేహం లేదు. వరుణ్ చక్రవర్తి, ఆండ్రి రస్సెల్ గత సీజన్‌లో పెద్దగా రాణించలేదు. ఈసారి మాత్రం కేకేఆర్ తరఫున వరుణ్ అత్యధిక వికెట్లు తీయగలిగాడు. రస్సెల్ కూడా విధ్వంసకరమైన ఇన్నింగ్స్‌లతో ప్రత్యర్థులను హడలెత్తించాడు. 'అతడి గురించి ఎలా వివరించాలో కూడా పదాలు రావడం లేదు. మమ్మల్ని లక్ష్యం దిశగా నడిపించడంలో చాలా శ్రమించాడు" అని నాయర్ గురించి రస్సెల్ చేసిన వ్యాఖ్యలు చాలు అతడి కోచింగ్ స్కిల్స్ ఏంటని చెప్పేందుకు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com